జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
94402 31967

రంగారెడ్డి | ఆదివారం 20 సెప్టెంబర్ 2026 | సంపుటి : 17 | సంచిక : 80 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, మాసం : జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, సూర్య చంద్రుల సమయాలు సూర్యోదయం : 5:28 , సూర్యాస్తమయం : 6:32 , చంద్రోదయం : 3:38 చంద్రాస్తమయం : 3:07 పంచాంగం, తిథి : శుద్ధ ద్వాదశి రా. 10:31 వరకు, తర్వాత త్రయోదశి, నక్షత్రం: విశాఖ రా. 8:10 వరకు, తర్వాత అనూరాధ, యోగం : సిద్ధం మ. 1:19 వరకు, తర్వాత సాధ్యం, కరణం: బవ ఉ. 9:47 వరకు, తర్వాత బాలవ రా. 10:31 వరకు, తర్వాత కౌలవ

Published From RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail : prajajyothidaily@gmail.com



# కబళిస్తున్న మృత్యువు

## హైదరాబాద్- బెంగళూరు హైవే, ఔటర్‌పై ప్రమాదాల పరంపర

## ప్రాణాలు పోతున్నా పట్టని యంత్రాంగం



శంషాబాద్

అటు జాతీయ రహదారులు.. ఇటు ఔటర్ రింగ్ రోడ్డు రక్తమోడుతున్నాయి. నిత్యం ఏదో ఒకచోట ప్రమాదాలు జరగడం.. ప్రాణాలు గాల్లో కలవడం సాధారణంగా మారింది. ముఖ్యంగా రాత్రివేళ ప్రయాణించాలంటే వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోంది. తాజాగా శనివారం తెల్లవారుజాము శంషాబాద్ పరిధి పాలమాకుల వద్ద హైదరాబాద్ - బెంగళూరు హైవేపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు దుర్మరణం చెందగా.. శామీర్‌పేట వద్ద ఔటర్‌పై ఓ వాహనాన్ని డీసీఎం ఢీకొట్టిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు.

రూ.542 కోట్లతో 12 కి.మీ. మార్గాన్ని..

హైదరాబాద్- బెంగళూరు జాతీయ రహదారిని శంషాబాద్ సర్కిల్ తొండుపల్లి నుంచి కొత్తూరు వరకు ఆరు లేన్లుగా చేపట్టిన విస్తరణ పనులు ముందుకు సాగడం లేదు. రెండు వైపులా భారీ గుంతలు తవ్వి.. సిమెంట్ దిమ్మెలు పెట్టారు. అవే వాహనదారుల ప్రాణాలు తీస్తున్నాయి. 12 కి.మీ. మేర విస్తరణకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐఏ) రూ.542 కోట్ల నిధులు మంజూరు చేసింది. 2022 ఏప్రిల్ 29న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ పనులకు శంకుస్థాపన చేశారు. పనులను 2026 ఫిబ్రవరి నాటికే పూర్తి చేయాలి. నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు 25 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. గుత్తేదారు పనులను ఇష్టారాజ్యంగా చేయడం శాపంగా మారింది. కాగా.. గుత్తేదారు పనులను నిర్లక్ష్యం చేయడంతో గత మార్చిలోనే తొలగించామని, త్వరలోనే మరో గుత్తేదారుకు పనులను అప్పగిస్తామని ఎన్‌హెచ్‌ఏఐఏ అధికారి తెలిపారు.

# పట్టుతో బంగారం పండిస్తున్న కోరింతకుంట తండా రైతులు

## తలకొండపల్లి సత్తా చాటిన కోరింతకుంట గ్రామ పట్టు పరిశ్రమ రైతులు

## అభినందనలు తెలిపిన తమిళ మంత్రి పి.మధన్ రాజా,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** ఒకప్పుడు వలసలకు,కరువుకు కేరాఫ్ గా ఉన్న తలకొండపల్లి మండలం ఇప్పుడు పట్టు పరిశ్రమకు కేరాఫ్ గా మారింది.దీనికి ప్రధాన కారణం కోరింతకుంట గ్రామంలో ఏర్పాటైన సెరికల్చర్ రిసోర్స్ సెంటర్ గా చెప్పుకోవచ్చు.ఈ సెంటర్ సాధించిన విజయాలను చూసేందుకు తమిళనాడు రాష్ట్ర గ్రామీణ పరిశ్రమలు మరియు ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి పి.మధన్ రాజా శనివారం స్వయంగా తరలివచ్చారు.ఉదయం 11 గంటలకు కోరింతకుంట చేరుకున్న మంత్రికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,సెరికల్చర్ అధికారులు,రైతులు ఘన స్వాగతం పలికారు.మొదట సెరికల్చర్ రీసోర్చ్ లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను మంత్రి తిలకించారు.అక్కడ మల్బరీ నర్సరీ నుండి పట్టు సాగు తయారీ వరకు ఉన్న ప్రాసెస్ ను వివరించారు.అనంతరం గ్రామంలో శక్రు నాయక్ స్వయంగా నిర్వహిస్తున్న 2 ఎకరాల మల్బరీ తోటను సందర్శించారు.

# ఇంకెన్నాళ్లు కుల వివక్షత

- కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు
- పరామర్శించిన ఎమ్మార్పీఎస్, కుల సంఘాల ప్రతినిధులు



# శాస్త్రీయ పద్ధతుల్లో జీవాల పెంపకంతోనే అధిక లాభాలు



పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం నిపుణులు

రాజేంద్రనగర్ లోని పీవీఎన్‌ఆర్‌టీవీయూ గొర్రెలు, మేకల పెంపకంలో ఆధునిక యాజమాన్య పద్ధతులు' అనే అంశంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం

శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న 130 మంది యువ రైతులు, ప్రోత్సాహకులు, పశువులతో కళాశాల నిపుణులు

# శాస్త్రీయ పద్ధతుల్లో జీవాల పెంపకంతోనే అధిక లాభాలు

పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం నిపుణులు

రాజేంద్రనగర్ లోని పీవీఎన్ఆర్‌టీవీయూ గొర్రెలు, మేకల పెంపకంలో ఆధునిక యాజమాన్య పద్ధతులు' అనే అంశంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం

శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న 130 మంది యువ రైతులు, ప్రోత్సాహకులు, పశువులతో కళాశాల నిపుణులు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** శాస్త్రీయ పద్ధతుల్లో జీవాల పెంపకంతోనే అధిక లాభాలు వస్తాయని పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం నిపుణులు పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయం పశు వైద్య కళాశాలలోని పశుగణ క్షేత్ర సముదాయం ఆధ్వర్యంలో 'జీవాల (గొర్రెలు, మేకల) పెంపకంలో ఆధునిక యాజమాన్య పద్ధతులు అనే అంశంపై ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాదాపు 130 మంది యువ రైతులు, ఔత్సాహికులు పాల్గొనీ భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రయోజనకరమైన శిక్షణ కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు.ఈ సందర్భంగా కళాశాల అసోసియేట్ డీన్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలు తక్కువ పెట్టుబడితో చిన్న జీవాలైన గొర్రెలు, మేకల పెంపకం చేపట్టి ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని స్పష్టం చేశారు. అనంతరం సీనియర్ ప్రొఫెసర్, విభాగ అధిపతి డాక్టర్ టి. రఘునందన్ ప్రసంగిస్తూ, గ్రామీణ మరియు పట్టణ ప్రాంత యువత సంప్రదాయ పద్ధతులకు స్వస్తి పలికి, ఆధునిక శాస్త్ర పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని జీవాల పెంపకం చేపడితే అధిక నికర లాభాలు ఆర్జించవచ్చని పిలుపునిచ్చారు.ఈ శిక్షణలో భాగంగా ప్రొఫెసర్ ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వనరులతో తక్కువ ఖర్చుతో గొర్రెలు, మేకల పోషణ చేపట్టే మెలకువలను వివరించారు. విధ మేలు జాతుల ఎంపిక, లాభదాయకమైన పొట్టేలు పిల్లల పెంపక విధానాలపై ప్రొఫెసర్ పి. అమరేశ్వర్ రైతులకు సమగ్ర అవగాహన కల్పించగా, జీవాల పెంపకం పై సమగ్ర నిర్వహణ పద్ధతుల గురించ డా సుష్మ వివరించారు అలాగే వివిధ రకాల పశుగ్రాసాల సాగు, నిల్వ పద్ధతుల ద్వారా దాణా ఖర్చును ఏ విధంగా తగ్గించుకోవచ్చో డాక్టర్ రామకృష్ణ సవివరంగా తెలియజేశారు. జీవాలకు సోకే వివిధ వ్యాధులు, వాటి లక్షణాలు, సకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు నివారణ చర్యలు, టీకాల ప్రాధాన్యత గురించి ప్రొఫెసర్ కె. లక్ష్మి శిక్షణార్థులకు మార్గదర్శనం చేశారు. అనంతరం డాక్టర్ సీహెచ్. శివకుమార్ శిక్షణార్థులను క్షేత్రస్థాయిలోని జీవాల ఫారమ్‌కు తీసుకెళ్లి ప్రత్యక్ష శిక్షణ ఇచ్చి ధ్రువపత్రాలు పంపిణీ చేశారు.

# అత్తాపూర్ ఇస్కాన్ ఆలయంలో ఘనంగా రాధాష్టమి వేడుకలు

ఇస్కాన్ ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హారతులు

భక్తులతో కిటకిటలాడిన అత్తాపూర్ ఇస్కాన్ ఆలయం



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాజేంద్రనగర్ జోన్ అత్తాపూర్‌లోని ఇస్కాన్ ఆలయంలో శనివారం రాధాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. రాధారాణి జన్మదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం మంగళహారతితో ప్రారంభమైన వేడుకల్లో గురుపూజ, శృంగార దర్శన హారతి, రాధారాణి లీలలపై ప్రత్యేక ప్రవచనం నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటలకు మహా అభిషేకం చేపట్టారు. మధ్యాహ్నం రాజభోగ హారతి అనంతరం భక్తులకు మహాప్రసాదం పంపిణీ చేశారు. రాధాష్టమి వేడుకలకు సుమారు 10 వేల మంది భక్తులు, సందర్శకులు హాజరయ్యేలా ఆలయ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు భక్తులకు మహాప్రసాదం అందించేలా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

# సర్కార్ దవాఖానా నిర్మాణ పనులు పర్యవేక్షించిన ఎమ్మెల్యే.....

ఇబ్రహీంపట్నం ప్రభుత్వాస్పత్రిని మోడల్‌గా తీర్చిదిద్దుతాం..

అందుకే ప్రతీదశ పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నా...

పెద్దచెరువును టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దుతా...

నియోజకవర్గంలో ప్రతీ రోడ్డు బాగుకోసం దృష్టి..

ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి...





**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి:** తాను వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని ఏ సంకల్పంతో నిర్మిస్తున్నానో... అదే సంకల్పంతో ఇబ్రహీంపట్నం సర్కార్ దవాఖానాను నిర్మాణం చేపడుతున్నట్లు, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి తెలిపారు. శనివారం ఇబ్రహీంపట్నంలో పర్యటించిన ఆయన... సర్కార్ దవాఖానా నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే... వీలైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా దిశానిర్దేశం చేశారు. తాత్కాలిక దవాఖానాలో సేవలు, మౌలికసదుపాయాలు, తదితర అంశాలపై వైద్యులతో చర్చించారు.

కార్పొరేట్ దవాఖాన తరహాలో....

అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... వచ్చే ఆర్థిక సంవత్సరం నాటికి పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తీసుకురావడం జరుగుతుంది ఆయన తెలిపారు. పేదలకు పైసా ఖర్చులేకుండా కార్పొరేట్ దవాఖాన తరహాలో వైద్యసేవలందించే దిశగా ఇబ్రహీంపట్నం సర్కార్ దవాఖాను తీర్చిదిద్దుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే పనుల పురోగతిని ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. వీలైనంత త్వరగా పనులు పూర్తిచేస్తామన్న మల్‌రెడ్డి... దవాఖాన కావాల్సిన సౌకర్యాలను, వైద్యులను ఏర్పాటు చేస్తామని చెప్పారు.

పర్యాటకకేంద్రంగా పెద్దచెరువు...

ఇబ్రహీంపట్నం పెద్దచెరువు పర్యాటకకేంద్రంగా తీర్చిదిద్దటంపై దృష్టిసారించినట్లు ఎమ్మెల్యే మల్‌రెడ్డి చెప్పారు. బోటింగ్, రెస్టారెంట్‌లాంటి వాటి ఏర్పాటుతో టూరిజం స్పాట్‌గా మార్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.

నిర్మాణంలో ఉన్న రోడ్లన్నీ పూర్తి చేస్తా...

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలోని ప్రతీ గల్లీతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రోడ్ల బాగుకు దృష్టి సారించినట్లు మల్‌రెడ్డి చెప్పారు. ఇప్పటికే సర్కార్ దృష్టికి తీసుకువెళ్లానని... నిర్మాణంలో ఉన్న రోడ్లన్నీ త్వరలోనే పూర్తవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, సిఐ మహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్, ఆర్ అండ్ బి అధికారులు, సర్కార్ దవాఖాన సూపరిండెంట్, వైద్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు రామదాసు నాయక్, ఏఎంసి డైరెక్టర్లు దొంతరమోని రాజు, తాళ్ల మహేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, మండల అధ్యక్షులు రావణమోని లింగం, కొంగర డివిజన్ అధ్యక్షులు చెన్నమోని రమేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతిగళ్ల మహిపాల్, రాచర్ల వెంకటేశ్వర్లు, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, తాళ్ల శ్రీశైలం గౌడ్, సిద్దంకి కృష్ణారెడ్డి మంకాల దాసు, వింజమూరి ప్రేమాకర్ రెడ్డి, ప్రశాంత్ రావు, మహిళ నాయకురాలు జయమ్మ, సత్య రాణి, కోడూరి రమేష్, వరికుప్పల సుధాకర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సేవా సమితి ఆధ్వర్యంలో లడ్డు వేలం పాట

20వేల రూపాయలకు దక్కించుకున్న మంగంపేట కృష్ణ



**కొత్తూరు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని గణేష్ హోటల్ గల్లిలో తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ కార్మికుల సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద లడ్డు వేలం పాటలో 20వేల రూపాయలకు మంగంపేట కృష్ణ దక్కించుకున్నారు.గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డూ వేలం పాటలో లడ్డు దక్కించుకున్న కృష్ణను ఇంటి వరకు డప్పు వాయిద్యాలతో సాగనంపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు ఎండి జాఫర్,భవన కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కర్రోళ్ల నరసింహ,ఉపాధ్యక్షుడు గాలిగాని ఇస్తారి,సెక్రటరీ కర్రోళ్ల రామచంద్రయ్య,జాయింట్ సెక్రెటరీ కుమ్మరి వెంకటయ్య, కార్యవర్గ సభ్యులు శివకుమార్,రమేష్,వెంకటేష్, శేషగిరి,చలపతి, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి "ఎస్బిఐ "బీమా భరోసా.. రూ.20 లక్షల పరిహారం

రోడ్డు ప్రమాద మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల బీమా పరిహారం

ఎస్‌బీఐ కొత్తూరు శాఖలో పీఏఐ క్లెయిమ్ సెటిల్‌మెంట్.

నామినీకి చెక్కు అందజేత




**నందిగామ సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్‌బీఐ ఖాతాదారుడి కుటుంబానికి వ్యక్తిగత ప్రమాద బీమా కింద రూ.20 లక్షల పరిహారం అందింది. కొత్తూరు ఎస్‌బీఐ శాఖలో సెటిల్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేసి, మృతుడి నామినీ కల్పనకు రూ.20 లక్షల క్లెయిమ్ చెక్కును అధికారులు అందజేశారు. కొత్తూరు ఎస్‌బీఐ శాఖకు చెందిన కావలి శ్రీకాంత్ నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, ఆయనకు సంబంధించిన బీమా క్లెయిమ్‌ను పరిశీలించిన అనంతరం రూ.20 లక్షల పరిహారం మంజూరైంది. ఈ సందర్భంగా వికారాబాద్ రీజియన్ రీజినల్ మేనేజర్ డి. మోహన్ నాయక్, కొత్తూరు శాఖ మేనేజర్ ప్రవీణ వీరమరెడ్డి నామినీ కల్పనకు క్లెయిమ్ చెక్కును అందజేశారు.

క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లో ఎస్‌బీఐ కొత్తూరు శాఖ సిబ్బంది, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి, ప్రక్రియను సకాలంలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా క్రాస్‌సెల్ బిజినెస్‌కు సహకారం, మార్గదర్శకత్వం అందించిన లిడీజీఎం మధన్ ఎస్.లికు బృందం కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌కు చెందిన ఎంఎస్ఎం రమేష్, సీఎస్ఎం పృథ్వీరాజ్, బీడీఎం ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. క్లెయిమ్‌ను సకాలంలో పరిష్కరించడంపై ఎస్‌బీఐ కొత్తూరు శాఖ మరియు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ బృందాన్ని అధికారులు అభినందించారు.

# పరిశోధన, పరిశ్రమల మధ్య వారధిగా సీఐఐ-జీబీసీ



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** శక్తి సామర్థ్యం, సుస్థిరత రంగాల్లో పరిశోధనను పరిశ్రమల ఆచరణాత్మక అవసరాలతో అనుసంధానించేందుకు సీఐఐ-గ్రీన్ బిజినెస్ సెంటర్(సీఐఐ-జీబీసీ) జాతీయ స్థాయి వేదికను ఏర్పాటు చేస్తోందని ఐఐ-జీబీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.ఎస్.వెంకటగిరి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లో జరిగిన 25వ సిఐఐ ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్-2026లో 'తక్కువ కార్బన్ టెక్నాలజీలు, శక్తి సామర్థ్యం'పై 40కి పైగా పరిశోధనా పత్రాలు అందగా, 18 పత్రాలను ప్రదర్శనకు ఎంపిక చేసినట్లు తెలిపారు. పారిశ్రామిక డీకార్బనైజేషన్, పునరుత్పాదక శక్తి, బయోఫ్యూయల్స్, సిమెంట్, సర్క్యులర్ ఎకానమీ, ఎఐ తదితర అంశాలపై పరిశోధనలు ప్రదర్శనలు జరిగాయన్నారు. పరిశోధనలను పైలట్లు, పరిశ్రమ భాగస్వామ్యాలు, ప్రాజెక్టులుగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. జ్యూరీ సభ్యులు ప్రొ.జ్యోతిర్మయ్ మాథుర్, ప్రొ.మోరపాకల శ్రీనివాస్, ప్రొ.విజయలక్ష్మి తాటిపర్తి తదితరులు పాల్గొన్నారు.

# మైనంపల్లి చొరవతో కౌకూర్‌లో అభివృద్ధి పనులకు కదలిక

కింది బస్తీలో రూ.1.60 కోట్లతో బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి శ్రీకారం



**అల్వాల్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** యాప్రాల్ డివిజన్ పరిధిలోని కౌకూర్ కింది బస్తీలో మౌలిక వసతుల అభివృద్ధికి కీలక అడుగు పడింది. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు చొరవతో, స్థానిక ప్రజల సమక్షంలో హనుమాన్ దేవాలయం నుంచి పోచమ్మ దేవాలయం మీదుగా ప్రియదర్శిని ఎగ్జిస్టింగ్ నాలా వరకు బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. పనుల్లో భాగంగా అవసరమైన స్టీల్ మెటీరియల్‌ను ఇప్పటికే నిర్మాణ ప్రదేశానికి తరలించి డంప్ చేశారు. ఈ బాక్స్ డ్రెయిన్ నిర్మాణానికి రూ.1.60 కోట్ల వ్యయం కానుంది.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సోషల్ యాక్టివిస్ట్ తుడిమెళ్ల మల్లిఖార్జున్ మాట్లాడుతూ, కౌకూర్ అభివృద్ధి పట్ల మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు సహకారం, చొరవతో అభివృద్ధి పనులు ముందుకు సాగుతున్నాయని తెలిపారు. అదేవిధంగా హనుమాన్ టెంపుల్ మెయిన్ రోడ్ నుంచి కింది బస్తీ హనుమాన్ దేవాలయం వరకు రూ.90 లక్షల వ్యయంతో 1000 ఎంఎం స్టార్మ్ వాటర్ పైప్‌లైన్ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని వెల్లడించారు. బాక్స్ డ్రెయిన్‌కు రూ.1.60 కోట్లు, స్టార్మ్ వాటర్ పైప్‌లైన్‌కు రూ.90 లక్షలు కలిపి మొత్తం రూ.2.50 కోట్ల విలువైన డ్రైనేజీ ప్రాజెక్టు కౌకూర్‌లో చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ మొత్తం బడ్జెట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించిందని మల్లిఖార్జున్ తెలిపారు. కౌకూర్‌ను వరద రహిత ప్రాంతంగా తీర్చిదిద్ది, మోడల్ కౌకూర్‌గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గోమారం అంజిరెడ్డి, అల్లి మల్లేష్, ఆసిఫుల్లా ఖాన్, కాలీల్, నరసింహారెడ్డి, తివారి, ప్రవీణ్, సుబేదార్ యాదవ్, రామకృష్ణ, సాదిక్, లక్ష్మణ్, మురళి, సతీష్, అరుణ్ కుమార్, రాజ్‌కుమార్, మంజుల, ప్రమీల, లక్ష్మీ, జ్యోతి, సుజాత, లావణ్య, అంజలి, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి) :** బృందావన్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ ముదిరాజ్ విఘ్నేశ్వరుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలకు ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. నవరాత్రి ఉత్సవాలు ఐక్యత, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పృథ్వీ రాథోడ్, సభ్యులు బాలరాజ్ చారి, రమేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, సంపత్ రావు, రవి చౌహాన్, సందీప్ కుమార్, రాము నాయక్, రాంప్రసాద్, లక్ష్మణ్‌తో పాటు కాలనీ మహిళలు పాల్గొని కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఇంకెన్నాళ్లు కుల వివక్షత

**కులం పేరుతో దూషించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు**

**పరామర్శించిన ఎమ్మార్పీఎస్, కుల సంఘాల ప్రతినిధులు**



**తాండూరు సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి :-** ఇంకెన్నాళ్లు ఎస్సీ వర్గాలపై ఈ కుల వివక్షత చూపుతారని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి నాయకులు తీవ్రంగా ఖండించారు. యాలాల మండలం గంగసారం గ్రామంలో జరిగిన నిమజ్జనోత్సవంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులపై అకారణంగా దాడి చేసి గాయాలకు గురి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బిసి వర్గాలు చేసిన దాడిలో గాయపడిన గంగాసారం గ్రామానికి చెందిన హరిజన ఆనంద్, హరిజన శివ కుమార్, హరిజన్ వీరేశం,హరిజన భరత్, హరిజన లక్ష్మీలను శనివారం రోజు తాండూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీరు తక్కువ జాతి వాళు (మాదిగలు) అంటు కులం పేరుతో దూషించి మహిళలు అనికూడా చూడకుండా విచక్షణ రహితంగా దాడి చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇట్టి విషయంలో న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వికారాబాద్ జిల్లా ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా ఉప అధ్యక్షుడు పి నర్సింలు మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుట్టకింది రవి మాదిగ, చిట్టి గిద్ద కిష్టయ్య మాదిగ, యాలాల్ మండల ఇంచార్జి సూర్య ప్రకాష్ మాదిగ, జిల్లా నాయకులు మహేందర్ మాదిగ, సుభాష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ యాలాల్ మండల అధ్యక్షుడు మెట్లి నరేష్ మాదిగ, సుధాకర్ మాదిగ, ఎం ఎస్ ఎఫ్ జిల్లా కో ఇంచార్జి శివాజీ మాదిగ, తాండూర్ మండల నాయకులు వెంకట్ మాదిగ,భరత్ మాదిగ, శ్రీశైలం మాదిగ, శివకుమార్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా యాలాల మండలం గంగసారం గ్రామంలో మాదిగలపై బీసీ సామజిక వర్గానికి చెందిన వ్యక్తులు కావాలని మాదిగలను తక్కువ చూపుతో చూస్తూ కుల వివక్షతను చూపుతున్నా రని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, గంగాసారం



గ్రామస్థులు నర్సింలు, శివకుమార్, శ్రీనివాస్ ,శ్రీనివాస్, జనార్ధన్,వీరప్ప, శ్రీను,ఆనంద్,పెద్ద నర్సింలు, తదితరులు ఉన్నారు.

# కరెంటు కోతలతో రైతులకు తీరని ఇక్కట్లు

**భగ్గుమన్న రైతు సంఘం మండల కమిటీ నాయకులు**

**కరెంటు కోతలపై ఏఈకి వినతి ఇచ్చిన నాయకులు**

**ఉచిత విద్యుత్ హామీని అమలు చేయలేని పరిస్థితి**

**విద్యుత్ కోతలతో పంట పెట్టుబడి వెళ్ళని దుస్థితి**

**ఏఈ చొరవతో 24 గంటలు కరెంటు సౌకర్యం కల్పించాలి**




**యాచారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** తరచూ విధించే విద్యుత్ కోతలతో పంట పెట్టు బడులు పెట్టిన రైతులు పంటల కోసం తప్పని తిప్పలు పడుతున్నారని రైతు సంఘం నాయకులు భగ్గుమన్నారు. రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో రైతులకు 24 గంటలు కరెంటు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో సాగర్ రహదారిపై ర్యాలీ నిర్వహించి కరెంటు ఆఫీసులో ఏఈకి అ నాయకులు వినతి అందజేశారు. రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ.. ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పి హామీని అమలు చేయలేని పరిస్థితిలో ఉందని విమర్శించారు. రైతుల వేసిన పంటలకు సకాలంలో వరుణుడు కరుణించకపోగా మరోవైపు సక్రమంగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో పంట పెట్టుబడులు కూడా వెళ్లని పరిస్థితి ఉందన్నారు. వర్షాభావం లేకపోవడంతో కరువుతో ఉన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఎఈ చొరవతో 24 గంటలు కరెంటు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రత్యేకమైన లైన్ ద్వారా కరెంటు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని క్రమంలో రైతులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. మండల అధ్యక్షులు మండల బాలరాజ్, మండల ప్రధాన కార్యదర్శి తావు నాయక్, ప్రజా సంఘాల నాయకులు ఆలంపల్లి నరసింహ, అంజయ్య, ఆలంపల్లి జంగయ్య, చందు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# తారానగర్ మల్లన్న స్వామి కమిటీ ఆధ్వర్యంలో వినాయక అన్న ప్రసాద కార్యక్రమం

**అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు**

**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని తారా నగర్ మల్లన్న స్వామి ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో శనివారం ఘనంగా అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.శ్రీ వినాయక స్వామి ఆశీస్సులతో నిర్వహించిన ఈ అన్నదాన కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని,స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు.భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ పవిత్రమైన అన్నదాన కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రతి ఒక్కరి సహకారం ఎంతో కీలకంగా నిలిచిందని మల్లన్న స్వామి ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమానికి తమ విలువైన సమయాన్ని కేటాయించి, సేవాభావంతో ప్రత్యక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ కమిటీ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.శ్రీ వినాయక స్వామి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఎల్లప్పుడూ ఉండాలని,ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో,ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.ఈ పవిత్రమైన అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించడంలో విశేషంగా సహకరించిన నీలి జ్ఞానేశ్వర్,దశరథ్ ముదిరాజ్, తోగరు ఓమేశ్వర్, తక్ అశోక్ కుమార్, మల్లేష్ యాదవ్, ఇట్లాపూర్ ప్రభాకర్ రెడ్డిలను కమిటీ సభ్యులు మోహన్ ముదిరాజ్, జె. శ్రీకాంత్,నిశాంత్,నవీన్,జె. ఉమాకాంత్, బి. శ్రీకాంత్లు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.అదేవిధంగా కాలనీ మహిళామణులు కూడా తమ వంతు సహాయ సహకారాలను అందిస్తూ అన్న ప్రసాద కార్యక్రమం విజయవంతం కావడానికి తోడ్పాటునందించారు. వారి సేవాభావాన్ని కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించారు. సామాజిక ఐక్యత,భక్తి, సేవాభావానికి ప్రతీకగా ఈ అన్న ప్రసాద కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందని కమిటీ సభ్యులు తెలిపారు.



# అగ్ని ప్రమాదాలపై పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**టిల్ కడిల్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ చిన్నారులు అగ్నిమాపక కేంద్రం సందర్శన**





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగి సర్కిల్ పరిధిలోనీ నెక్నంపూర్ డివిజన్ పుప్పలగూడ బాలాజీ నగర్ లో గల ఉన్న లిటిల్ కడిల్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ చిన్నారి విద్యార్థులు అవగాహన కార్యక్రమం సందర్భంగా అగ్నిమాపక కేంద్ర సందర్శన సందర్శించారు.ఈ విద్యా విషయక క్షేత్ర పర్యటనలో భాగంగా, సమాజ రక్షణలో అగ్నిమాపక సిబ్బంది పోషిస్తున్న కీలక పాత్రను మరియు అత్యవసర సమయాల్లో వారు ప్రదర్శించే సాహసాలను చిన్నారులు ప్రత్యక్షంగా చూసి తెలుసు కున్నారు. చిన్నతనంలోనే విద్యార్థులకు అగ్నిప్రమాదాల పట్ల అవగాహన, సురక్షిత చర్యలపై స్పష్టత కల్పించడంలో ఫైర్ స్టేషన్ అధికారులు చూపిన చొరవ మరియు వారి ఆప్యాయత ఎంతో ప్రశంసనీయం. పిల్లల పట్ల ఎంతో ఓపికతో వ్యవహరిస్తూ, ఫైర్ ఇంజిన్ పనితీరు మరియు భద్రతా నియమాలను సులభ శైలిలో వివరించి వారిలో స్ఫూర్తిని నింపి, చిన్నారులకు అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఫైర్ ఇంజిన్ పనిచేసే విధానం మరియు అత్యవసర సేవల ప్రాముఖ్యతను ఎంతో ఓపికగా వివరించారు. విద్యార్థులకు ఆప్యాయంగా అవగాహన కల్పించి, వారిని ఎంతో ఆదరించిన అగ్నిమాపక కేంద్ర అధికారికి మరియు సిబ్బంది అందరికీ లంగర్ హౌస్ ఫైర్ స్టేషన్ అధికారి సంతోష్ కుమార్, మహేష్, తాహిర్ అలీ ఖాన్, కోమల్, కమలేశ, విజయ్, రవి తదితరులకు పాఠశాల ప్రిన్సిపాల్ హర్షిత సక్సేనా, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు.

# తప్పుడు నివేదిక ఇచ్చారంటు కార్యదర్శి పై ఎంపిడిఓకు ఫిర్యాదు

**అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లు పక్కదారి**




**దోమ సెప్టెంబర్ 19 ( ప్రజాజ్యోతి ) :** మండల పరిధిలోని రాకొండ గ్రామ పంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జాబితా తప్పు నివేదిక గ్రామ కార్యదర్శి ఉన్నత అధికారులకు సమర్పించారంటు రాకొండ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామస్థులు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి కార్యదర్శిపై ఫిర్యాదు చేశారు.గత కొన్ని రోజుల క్రిందట రాకొండ గ్రామ పంచాయతీకి ఇంచార్జి భాద్యతలు తీసుకున్న సంభంధిత అధికారి ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీ సభ్యులకు, గ్రామ ప్రజలకు సమాచారం ఇవ్వకుండా తన ఇష్టానుసారంగా జాబితా తయారుచేసి ఉన్నత అధికారులకు ఇచ్చారని, దింతో నిజమైన లబ్ధిదారులకు మొండి చెయ్యి మిగిలిందన్నారు.ఇట్టి విషయమై సంభంధిత ఎంపిడిఓ తో గ్రామస్థులు అవకత వకలపై చర్చిస్తుండగా కార్యదర్శి ఉన్నత అధికారి ముందే గ్రామస్థులను బెదిరిస్తు నా ఇష్టం వచ్చినట్టు చేస్తా మీరేంచేయగలరో చేసుకోండి అని దురుసుగా ప్రవర్తించాడని గ్రామస్థులు వాపోయారు.దీనిపై స్పందించిన ఎంపిడిఓ తప్పుడు నివేదికపై సోమవారం హౌసింగ్ ఏఈ తో చర్చించి న్యాయం చేస్తానని,కార్యదర్శి దురుసు ప్రవర్తనపై శాఖ పరమైన చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు.

# చాకల్‌పల్లి ప్రభుత్వ పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం

**చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్**



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) సెప్టెంబర్ 19 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని చాకల్ పల్లి గ్రామ పాఠశాలలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్.టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చాకల్‌పల్లి జడ్పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ప్రధానోపాధ్యాయురాలు అరుణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్ ఈ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్యతో పాటు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు పాఠశాల యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్,బూట్లు,టై,బెల్ట్‌తో పాటు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలలను మరింత అభివృద్ధి చేసి విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని చంద్రశేఖర్ తెలిపారు.విద్యార్థుల చదువుపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శశికాంత్,దత్తాత్రేయ,హరి,విజయ్,విద్యార్థుల తల్లిదండ్రులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబాయి విజయ్ కుమార్,హనుమంతు,బొక్కా రాములు,రవి,చాకలి ఆంజయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకదంతా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి )** గాజులరామారం సర్కిల్ మహదేవపురం డివిజన్ దేవేందర్ నగర్ పోచమ్మ బస్తిలోని ఏకదంతా యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సలహాదారులు, ప్రముఖ కవి గాయకులు దరువు అంజన్న, జగద్గిరిగుట్ట ఎస్సై అప్పారావు, వైఎస్ఆర్సిపి రాష్ట్ర నాయకులు సతల గోపాల్, దేవేందర్ జేఏసీ అధ్యక్షులు పిట్ల మల్లేష్, పోచమ్మ బస్తీ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పటేల్ గారి గోపాల్ గౌడ్ లు పాల్గొని గణనాతుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... ఆ గణనాతుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషంగా జీవించాలని వేడుకున్నారు. తదనంతరం అతిథులందరిని ఏకాందంత యూత్ అసోసియేషన్ ప్రతినిధి సుగ్రీవుడు ముదిరాజ్ మరియు వారి బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ శివానంద్, రామాలయం టెంపుల్ చైర్మన్ బండారి శ్రీధర్ ముదిరాజ్, సీనియర్ నాయకురాలు అనీఫా, స్థానిక నాయకులు భాస్కర్, సుంకరి శివకుమార్,తెలంగాణ ఉద్యమ నాయకులు రాంచందర్, విగ్రహ దాత జెల్ల శివకుమార్, సీనియర్ జర్నలిస్టులు సరస్వతి నరేంద్ర రాజు, బాన్సువాడ వెంకటేష్, డాక్టర్ ఎల్లంపల్లి నర్సింలు, గణేష్, నరేష్, ఎర్రం శ్రీనివాస్ గుప్తా, శ్రీరామరాజు, భక్తుల శ్రీనివాస్ గౌడ్, సాయి రాజ్, పాండురంగం,నీరుడు శివ, యూత్ అసోసియేషన్ సభ్యులు గుర్రం శేఖర్ రెడ్డి, సింహాద్రి, వెంకట్ రెడ్డి, దత్తు, దాసు జానుపుల మల్లేష్, భరత్, చందూ, అభి, విద్యా, చౌడప్ప, ఉల్లాస్ రెడ్డి, ఉదయ్ రెడ్డి, జీవన్, అనిల్, సాయి నవదీప్, ధనుష్, సాయి, యశ్వంత్ రెడ్డి, లడ్డు, శివ, వంశీ, అలేఖ్య, సాయి ప్రసన్న, శృతి, శ్రీజ, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల పూజ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా గణేష్ నేత.



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి )** శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల మహంకాళి నగర్ జయశంకర్ కాలనీ పీజేఆర్ నగర్ పంచమి కాలనీ ఆల్విన్ కాలనీ తులసి నగర్ తదితర వినాయక మండపంలో నెలకొల్పిన విగ్నేశ్వరుని పూజాకార్యక్రమంలో పాల్గొని తదనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ ఆల్విన్ డివిజన్ పరిధిలోని వివిధ వినాయక మండపాల్లో పూజా కార్యక్రమాలకు విశిష్ట అతిథిగా పిలవడం ఆనందంగా ఉంది ఈ గణేష్ నవరాత్రులు ప్రతి కాలనీలో కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యమత్యంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది అలాగే ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు మన అందరి పైన ఉండాలని మనసారా కోరుకుంటున్నాను ఈ కార్యక్రమంలో నాగభూషణం యాదగిరి లాలం అరుణ్ సందీప్ శ్రీనివాస్ కిట్టు తదితరులతోపాటు కాలనీ కమిటీ సభ్యులు వినాయక మండపాలు ఆర్గనైజర్స్ భక్తులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బి కేర్ ఫౌండేషన్ అధ్యక్షులు బొంగునూరి కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లి 294 డివిజన్ జయంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రోటోకాల్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారితోపాటు మాజీ సర్పంచ్ కావలి గణేష్ ఏ ఆర్ సాధు యాదవ్ కుమార్ యాదవ్ వేణు కుమార్ దుడ్డు రాహుల్ చంద్రయ్య గుప్తా నరసింహారెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాలనీ ప్రజలు పాల్గొన్నారు

# భాషల పరిరక్షణతోనే సమాజ ప్రగతి



**మేడ్చల్, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** పూడూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, హిందీ భాషా దినోత్సవం, ఉపాధ్యాయ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ మంజుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ.. పాఠశాల విద్యార్థులకు ఏ అవసరం ఉన్నా తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించడంతో పాటు అవసరమైన సూచనలు, సలహాలు అందించి పదో తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి వై. శంకరయ్య మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా సెప్టెంబర్ 9న తెలుగు భాషా దినోత్సవాన్ని నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. జాతీయ ఉద్యమంలో భారతీయులను ఏకతాటిపైకి తీసుకువచ్చిన హిందీ భాషను అధికార భాషగా ప్రకటించిన సెప్టెంబర్ 14ను హిందీ భాషా దినోత్సవంగా, భారత తొలి రాష్ట్రపతి, రెండో ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించుకోవడం గర్వకారణమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్. మధుసూదన్‌రెడ్డి, విజయలక్ష్మి, కే. సాయి వరప్రసాద్, టి. రమాదేవి, కే.వి.ఎస్. రమాకుమారి, నికిత, ఇందిర తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడితే.. కెరీర్ సొంతం!

ఎంబీఏ ఫ్రెషర్స్‌కు దిశానిర్దేశం

బ్యాంకింగ్ రంగంలో అవకాశాలపై అవగాహన

రేయా కాలేజీలో ఓరియంటేషన్ కార్యక్రమం




**చేవెళ్ల, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):** లక్ష్యాన్ని నిర్దేశించుకుని అంకితభావంతో కష్టపడితే కెరీర్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని కెనరా బ్యాంక్ చేవెళ్ల బ్రాంచ్ మేనేజర్ ఎస్. దీపక్ అన్నారు. చేవెళ్లలోని రేయా స్కూల్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో 22వ బ్యాచ్ ఎంబీఏ ఫ్రెషర్స్‌కు శనివారం ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన దీపక్ మాట్లాడుతూ.. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించడంతో పాటు స్వీయ క్రమశిక్షణకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు. పరిసరాలను పరిశీలిస్తూ కొత్త విషయాలను నేర్చుకునే దృక్పథాన్ని పెంపొందించుకోవాలన్నారు. 'బ్యాంకింగ్ పరిశ్రమలోకి ఎలా ప్రవేశించాలి?' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కృషి, పట్టుదల, అంకిత భావంతో లక్ష్యాలను చేరుకోవచ్చన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. చంద్రమౌళి మాట్లాడుతూ.. రేయా కాలేజీ 21 ఏళ్లుగా నాణ్యమైన విద్యను అందిస్తోందన్నారు. విద్యార్థులకు అతిథి ఉపన్యాసాలు, కంపెనీల క్షేత్ర పర్యటనల ద్వారా ప్రాక్టికల్ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఎంబీఏ పూర్తిచేసిన వారికి విస్తృత ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వసుధారాణి వందన సమర్పించగా.. సయ్యద్ షాజియా వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఎన్. లక్ష్మారెడ్డి, సయ్యద్ హబీబ్, మహమ్మద్ జహంగీర్ ఖురేషి, కర్నాటి పి. కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఈరోజు న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కొలువున్న వినాయక స్వామి విగ్రహానికి పూలమాలవేసి యావత్ ఉద్యోగులు



అధికారులు ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ ఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ మరియు టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు వీ.దీ.కృష్ణ యాదవ్ ఆ దేవదేవుని కోరుకున్నారు ఈ సందర్భంగా ముజ్జిబ్ మాట్లాడుతూ అతి త్వరలో గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డి ఏ లు పిఆర్సి. అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని పేర్కొనడం జరిగింది.

# బీజేవైఎం మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంచార్జ్‌గా రవీందర్ రెడ్డి



**యాచారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** బిజీవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధిగా కొనసాగుతున్న వన్నవాడ రవీందర్ రెడ్డిని బీజేవైఎం మేడ్చల్ అర్బన్ జిల్లా ఇంచార్జ్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. విద్యార్థి దశ నుంచి ఏబీవీపీ కార్యకర్తగా తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించానని ప్రస్తుతం సింగారం ఉపసర్పంచ్ గా కొనసాగుతున్నారని రవీందర్ రెడ్డి చెప్పారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా కొత్త బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. మేడ్చల్ అర్బన్ జిల్లాలో యువతను పెద్ద ఎత్తున పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ, బీజేవైఎం సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# కబడ్డీ కదనంలో శివారెడ్డిపేట గురుకుల సత్తా!

వికారాబాద్ జోనల్ స్థాయిలో అండర్--14 బాలుర జట్టు ప్రథమ స్థానం.. జిల్లా స్థాయికి ఐదుగురు విద్యార్థుల ఎంపిక



**వికారాబాద్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి** వికారాబాద్ జోనల్ స్థాయి ఎస్‌జీఎఫ్ అండర్--14 బాలుర కబడ్డీ పోటీల్లో శివారెడ్డిపేట సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంతో బంగారు పతకం సాధించారు. జట్టుగా సమష్టి కృషితో ప్రత్యర్థులను సమర్థంగా ఎదుర్కొని విజయం సాధించడంతో పాఠశాలలో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ విజయంతో పాఠశాలకు చెందిన ఎస్. అర్జున్ (9వ తరగతి), కె. రాకేష్ (10వ తరగతి), డి. సంజయ్ (10వ తరగతి), టి. సిద్ధు (9వ తరగతి), జి. చరణ్ (9వ తరగతి) జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.
జోనల్ స్థాయిలో ప్రతిభ చాటి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. జిల్లా స్థాయిలోనూ ఇదే స్ఫూర్తితో రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# బీఆర్‌టీయూ కృషితో షీలా ఫోం కార్మికులకు వేతనాల పెంపు



**మేడ్చల్, సెప్టెంబర్ 19 (ప్రజాకలం):** బీఆర్‌టీయూ కృషితో షీలా ఫోం కంపెనీ కార్మికులకు వేతనాలు పెరగడం హర్షించదగ్గ విషయమని బీఆర్‌టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు, షీలా ఫోం కంపెనీ అధ్యక్షులు సంబు ప్రభాకర్ తెలిపారు. బీఆర్‌టీయూ యూనియన్ సలహాదారు నారాయణ, సంబు ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్మికుల వేతనాల పెంపుపై ఒప్పందం కుదిరింది. షీలా ఫోం కంపెనీలో పనిచేస్తున్న జూనియర్ కార్మికులకు రూ.11 వేలు, సీనియర్ కార్మికులకు రూ.13,500 మేరకు వేతనాలు పెంచినట్లు తెలిపారు. దీంతో కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కార్మికుల ఐక్యత, యాజమాన్యం సహకారంతోనే వేతనాల పెంపు ఒప్పందం సాధ్యమైందని నారాయణ, సంబు ప్రభాకర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో షీలా ఫోం ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ సిరాజుద్దీన్, సభ్యులు శ్రీనాథ్, చిల్ల నవీన్ కుమార్, భీము నాయుడు, నరేష్, స్మరణ కుమార్, జయజ్యోతి, లంక, జీరు ఎర్రయ్య, ఎన్.ప్రభాకర్, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు పాఠశాలకు శుద్ధి నీటి యంత్రం అందజేత



**మేడ్చల్, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** పూడూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం టిఫెన్‌బాకర్ ల్యాబొరేటరీస్ సంస్థ ఆధ్వర్యంలో రూ.50 వేల విలువైన నీటి శుద్ధి యంత్రం, నీటి నిల్వతో కూడిన శీతలీకరణ యంత్రాన్ని అందజేశారు. విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో సంస్థ ఈ పరికరాలను పాఠశాలకు అందించింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వై. శంకరయ్య మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సంస్థ చేపట్టిన ఈ సేవా కార్యక్రమం అభినందనీయమన్నారు. పిల్లల కోసం చేసిన ఈ మంచి కార్యక్రమం మరువలేనిదని, మండల విద్యాశాఖ తరఫున సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూడూరు ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు, పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీలత, టిఫెన్‌బాకర్ ల్యాబొరేటరీస్ సంస్థ ప్రతినిధులు బండి సుధీర్ యాదవ్, బాగం సురేష్, మలోత్ రెడ్యా నాయక్, ఉపాధ్యాయులు అనురాధ, తవిటినాయుడు, కోమలత, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ జోన్ పోటీల్లో స్నేహకు కాంస్య పతకం



**మేడ్చల్, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** పాండిచ్చేరిలో ఈ నెల 16న నిర్వహించిన సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో మేడ్చల్ సర్కిల్ అత్వెల్లికి చెందిన యువతి మండల స్నేహ కాంస్య పతకం సాధించింది. అండర్--18 విభాగంలో తెలంగాణ రాష్ట్రం తరఫున ప్రాతినిధ్యం వహించిన స్నేహ.. లాంగ్ జంప్‌లో ప్రతిభ కనబరిచి కాంస్య పతకాన్ని దక్కించుకుంది. ఈ పోటీల్లో దక్షిణ భారతదేశంలోని తొమ్మిది రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు. తీవ్ర పోటీ మధ్య లాంగ్ జంప్ విభాగంలో స్నేహ కాంస్య పతకం సాధించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకువచ్చింది. స్నేహ పతకం సాధించడంపై మేడ్చల్ ప్రాంతానికి చెందిన పలువురు క్రీడాభిమానులు, ఆమె కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు అభినందిస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# శేరిగూడలో నాలా కబ్జాపై విచారణకు సీపీఐ డిమాండ్.!

**గ్యాప్ ఏరియా భూములపై అధికారుల నిర్లక్ష్యం ఎప్పటివరకు?**

**గురునానక్, శ్రీఇందు కాలేజీలలో సర్కార్ భూమి అంటూ ఆరోపణలు..**

**ఆ యొక్క భూములపై తక్షణమే సర్వే చేపట్టాలి**

**సిపిఐ మండల కార్యదర్శి కావలి సురేష్...**

**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి:**"సర్కార్ భూములు, నాలాలు భావితరాల ప్రజల అవసరాల ఉపయోగపడే వాటిపై, తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలని "కావలి సురేష్ డిమాండ్ చేశారు. ఇబ్రహీంపట్నం పరిధిలోని గ్యాప్ ఏరియాలో సర్కార్ భూముల విషయంలో ఆక్రమణలకు సంబంధించిన ఆరోపణలు ఉన్నప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారులు సకాలంలో స్పందించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయని, సీపీఐ ఇబ్రహీంపట్నం మండల కార్యదర్శి కావలి సురేష్ అన్నారు. గురునానక్ కాలేజీ, శ్రీ ఇందు కాలేజీల పరిసరాల్లోని భూములపై వచ్చిన ఆరోపణలతో పాటు, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని శేరిగూడ ప్రాంతంలో ఉన్న గ్రూప్ ఏ రియల్ ఎస్టేట్ సంస్థక వెంచర్‌కు సంబంధించిన నాలా విషయంలో కూడా సమగ్ర విచారణ చేపట్టాలని, రెవెన్యూ ఇరిగేషన్ అధికారులను ఆయన డిమాండ్ చేశారు.

సహజంగా నీటి ప్రవాహానికి ఉపయోగపడే నాలాలు, కాలువలు, సర్కారు భూముల హద్దులను అధికారులు రికార్డుల ఆధారంగా పరిశీలించి స్పష్టంగా గుర్తించి అడ్డురాలు ఏర్పాటు చేయాలని కోరారు. వెంచర్ అభివృద్ధి సమయంలో నాలా మార్గంలో ఎలాంటి మార్పులు, పూడ్చివేతలు లేదా ఆక్రమణలు జరిగాయా అనే అంశంపై సంబంధిత శాఖలు స్థల పరిశీలన చేసి వాస్తవాలను వెల్లడించాలని అన్నారు.

స్థానిక అధికారుల నిర్లక్ష్యమే...

సర్కారు భూములు, నాలాలు, కాలువలను పరిరక్షించాల్సిన అధికారులు, ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించకుండా, విజిలెన్స్ దర్యాప్తులు లేదా తనిఖీలు జరిగే వరకు వేచి చూడటం సరికాదన్నారు.

రెవెన్యూ ఇరిగేషన్ అధికారుల పరిశీలన..!?

గ్యాప్ ఏరియా నుంచి శేరిగూడ వరకు ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువులు, నీటి ప్రవాహ మార్గాలపై సమగ్ర సర్వే నిర్వహించి, రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖల రికార్డులను పరిశీలించాలని సీపీఐ డిమాండ్ చేస్తోంది.



ఆక్రమణలు లేదా నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే సంబంధిత భూములను, నాలాలను సర్కారు ఆధీనంలోకి తీసుకుని, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కావలి సురేష్ కోరారు. "సర్కార్ భూములు, నాలాలు భావితరాల ప్రజల అవసరాల ఉపయోగపడే వాటిపై, అధికారుల నిర్లక్ష్యంతో వాటి స్వరూపం మారకుండా, తక్షణమే సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవాలను ప్రజల ముందుంచాలి."కావలి సురేష్ డిమాండ్ చేశారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న కూన శ్రీనివాస్ గౌడ్

**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి )** కే కే ఎం ట్రస్ట్ అధినేత, మేడ్చల్--మల్కాజ్‌గిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ గాజులరామారం సర్కిల్ పరిధిలోని గాజులరామారం విలేజ్ లో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో కూన శ్రీనివాస్ గౌడ్ కుమారుడు కూన సాయి చరణ్ గౌడ్ సైతం పాల్గొన్నారు అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు కూన శ్రీనివాస్ గౌడ్ కూన సాయి చరణ్ గౌడ్ శాలువాలతో సత్కరించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండప నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు స్థానిక నాయకులు ఇంద్రసేనారెడ్డి, బాలరాజు, పెంట రెడ్డి, సంజీవరెడ్డి,యాదగిరి, రాఘవేందర్ గౌడ్, వంశీ గౌడ్, కృష్ణ రెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి,యం సాగర్, సుజిత్ రెడ్డి, సురేష్, యశ్వంత్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కూన నరేష్ గౌడ్, దర్శన్ రెడ్డి, నవీన్ గౌడ్, ఋషి కుమార్, దుర్గయ్య, వాసు, టీ .యాదగిరి తదితరులు పాల్గొన్నారు..



# దుండిగల్ లో భారీగా గంజాయి పట్టివేత,6 గురి ముఠా సభ్యులు అరెస్ట్.




**దుండిగల్ సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి )** ఒరిస్సా నుండి మహరాష్ట్ర,సోలాపూర్ కు డిసీఎం లో భారీగా తరలిస్తున్న గంజాయి పట్టివేత. గంజాయి తరలిస్తున్న ఆరుగురు(అందులో ఒకరు మహిళా) ముఠా సభ్యుల అరెస్టు.ఔటర్ రింగ్ రోడ్ పై నిఘాపెట్టి పట్టుకున్న కుత్బుల్లాపూర్ జోన్ ఎస్ ఓ టీ పోలీసులు .సుమారు 426 కేజీల గంజాయి,ఒక డిసియం ,ఒక కారు స్వాధీనం.పోలీసుల స్వాధీనం చేసుకున్న మొత్తం(కారు డీసీఎం గంజాయి)విలువ సుమారు 2 కోట్ల 29 లక్షల విలువ ఉంటుందని తెలిపిన పోలీసులు. దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించిన డీసీపీ కోటిరెడ్డి.

# ఎమ్మెల్యే వాటర్స్ లోని వినాయకుని సందర్శించిన ఎం బి కృష్ణ యాదవ్



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కొలువున్న వినాయక స్వామి విగ్రహానికి పూలమాలవేసి యావత్ ఉద్యోగులు అధికారులు ప్రజల సుఖ సంతోషాలతో ఉండాలని తెలంగాణ ఎన్జీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముజీబ్ మరియు టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం.బి.కృష్ణ యాదవ్ ఆ దేవదేవుని కోరుకున్నారు ఈ సందర్భంగా ముజ్జుబ్ మాట్లాడుతూ అతి త్వరలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల డి ఏ లు పిఆర్సి. అన్ని సమస్యలు పరిష్కరించబడతాయని పేర్కొనడం జరిగింది.

# మహిళలకు ఇచ్చే గౌరవం ఇదేనా?

**హాఫీజ్‌పేట్ ఘటనపై భగ్గుమన్న మాజీ కార్పొరేటర్ బొబ్బా నవతారెడ్డి**

**భద్రతపై ప్రభుత్వానివి వట్టి మాటలేనా అని ఘాటుగా నిలదీత**

**బాధ్యుడైన సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):**మహిళలకు రక్షణ కల్పించాల్సిన పోలీసు సిబ్బందే నడిరోడ్డుపై ఓ మహిళను విచక్షణా రహితంగా చితకబాది, జుట్టు పట్టుకుని ఈడ్చుకెళ్లడం అత్యంత దుర్మార్గమని,కలిదింది రోజా,మమత తో కలిసి బొబ్బ నవత రెడ్డి ,మాజీ కార్పొరేటర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో మహిళలకు ఇస్తున్న,భద్రత ఇదేనా అని ఆమె ప్రభుత్వాన్ని ఘాటుగా ప్రశ్నించారు. హాఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ సమీపంలో ఓ మహిళపై రక్షణ సిబ్బంది (హోంగార్డు) అమానుషంగా దాడికి పాల్పడిన ఘటనను ఆమె తీవ్రంగా ఖండించారు.

**ప్రభుత్వానివి ప్రగల్భాలేనా**

ప్రజలకు అండగా నిలవాల్సిన భద్రతా వ్యవస్థలోని వ్యక్తే విచక్షణ కోల్పోయి మహిళపై దాడికి తెగబడటం తీవ్ర ఆందోళనకరమన్నారు. మహిళను జుట్టు పట్టుకుని పాశవికంగా లాక్కెళ్లే దృశ్యాలు సభ్యసమాజాన్ని తీవ్రంగా కలచివేస్తున్నాయన్నారు. దీన్ని బట్టి క్షేత్రస్థాయిలో కొందరు సిబ్బంది ఎంత బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారో స్పష్టమవుతోందని మండిపడ్డారు. మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని, వారి గౌరవాన్ని కాపాడుతున్నామని గొప్పలు చెప్పుకునే పాలకులు.. ఇలాంటి ఘటనలు జరగకుండా ఎందుకు కఠిన పర్యవేక్షణ చేపట్టడం లేదని ఆమె నిలదీశారు.

మాటలు కాదు.. చేతల్లో చూపాలి

మహిళల రక్షణపై ప్రభుత్వం కేవలం ప్రకటనలు, ప్రగల్భాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో భద్రతను చేతల్లో చూపించాలని నవతారెడ్డి డిమాండ్ చేశారు. రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, రహదారులపై మహిళలు నిర్భయంగా తిరిగేలా పూర్తి భరోసా కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హాఫీజ్‌పేట్ ఘటన చూస్తుంటే అసలు భద్రతా వ్యవస్థపైనే ప్రజల్లో భయం, ఆందోళన నెలకొనే ప్రమాదం ఉందన్నారు. అధికారులు తక్షణమే స్పందించి సదరు ఘటనకు దారితీసిన






పరిస్థితులపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు.

**వ్యవస్థలో మార్పు రావాలి..**

కారణం ఏదైనా సరే.. ఒక మహిళపై ఇంతటి భౌతిక దాడిని ఏమాత్రం సమర్థించలేమన్నారు. బాధ్యుడైన సదరు సిబ్బందిపై కేవలం శాఖాపరమైన చర్యలు మాత్రమే కాకుండా, చట్టపరంగానూ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి అమానుషాలు పునరావృతం కాకుండా పోలీసు, రైల్వే భద్రతా సిబ్బందికి.. ప్రజలతో, ముఖ్యంగా మహిళలతో ఎలా హుందాగా వ్యవహరించాలో శిక్షణ ఇవ్వాలన్నారు. విధి నిర్వహణలో సంయమనం పాటించేలా ఉన్నతాధికారులు నిరంతర నిఘా ఉంచాలని, కేవలం ఒక వ్యక్తి చేసిన తప్పుగా సరిపెట్టకుండా వ్యవస్థాగతంగా మార్పులు తీసుకురావాలని బొబ్బా నవతారెడ్డి ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబానికి "ఎస్బీఐ "బీమా భరోసా.. రూ.20 లక్షల పరిహారం

**రోడ్డు ప్రమాద మృతుడి కుటుంబానికి రూ.20 లక్షల బీమా పరిహారం**

**ఎస్‌బీఐ కొత్తూరు శాఖలో పీఏఐ క్లెయిమ్ సెటిల్‌మెంట్..**

**నామినీకి చెక్కు అందజేత**




**కొత్తూరు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్‌బీఐ ఖాతాదారుడి కుటుంబానికి వ్యక్తిగత ప్రమాద బీమా కింద రూ.20 లక్షల పరిహారం అందింది. కొత్తూరు ఎస్‌బీఐ శాఖలో సెటిల్‌మెంట్ ప్రక్రియను పూర్తి చేసి, మృతుడి నామినీ కల్పనకు రూ.20 లక్షల క్లెయిమ్ చెక్కును అధికారులు అందజేశారు. కొత్తూరు ఎస్‌బీఐ శాఖకు చెందిన కావలి శ్రీకాంత్ నాయక్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో, ఆయనకు సంబంధించిన బీమా క్లెయిమ్‌ను పరిశీలించిన అనంతరం రూ.20 లక్షల పరిహారం మంజూరైంది. ఈ సందర్భంగా వికరాబాద్ రీజియన్ రీజినల్ మేనేజర్ డి. మోహన్ నాయక్, కొత్తూరు శాఖ మేనేజర్ ప్రవీణ వీరమరెడ్డి నామినీ కల్పనకు క్లెయిమ్ చెక్కును అందజేశారు. క్లెయిమ్ సెటిల్‌మెంట్‌లో ఎస్‌బీఐ కొత్తూరు శాఖ సిబ్బంది, ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి, ప్రక్రియను సకాలంలో పూర్తి చేశారు. ఈ సందర్భంగా క్రాస్‌సెల్ బిజినెస్‌కు సహకారం, మార్గదర్శకత్వం అందించిన డీజీఎం మధన్ ఎస్.కు బృందం కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్‌కు చెందిన ఎంఎస్‌ఎం రమేష్, సీఎస్‌ఎం పృథ్వీరాజ్, బీడీఎం ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. క్లెయిమ్‌ను సకాలంలో పరిష్కరించడంపై ఎస్‌బీఐ కొత్తూరు శాఖ మరియు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ బృందాన్ని అధికారులు అభినందించారు.

# ఆదర్శ్ నగర్ గణనాథ మండపం వద్ద సేవా సంకల్ప్ అభియాన్...

**చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో 1000 మందికి అన్న ప్రసాద వితరణ...**



**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి ఆదర్శ్ నగర్ యూత్ అసోసియేషన్ గణనాథ మండపం వద్ద బిజెపి రాష్ట్ర నాయకుడు చింతకింది గోవర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించి, వెయ్యి మందికి పైగా భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ నందకుమార్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ ప్రజా జీవితంలో 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన పుట్టిన రోజు సెప్టెంబర్ 17 మొదలు అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా చింతకింది గోవర్ధన్ గౌడ్ వినాయక నవరాత్రి ఉత్సవాలలో ఐదు గణనాథ మండపాల వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించాలని సంకల్పించడం అభినందించదగ్గ విషయమని అన్నారు. ఇది ఆదర్శంగా తీసుకుని బిజెపి నాయకులు, మోడీ అభిమానులు వాడవాడలా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం చింతకింది గోవర్ధన్ గౌడ్ మాట్లాడుతూ.. దేశ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రధాని నరేంద్ర మోడీ పేరిట అన్న ప్రసాద వితరణ చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్టు తెలిపారు. ఆదర్శ్ నగర్ కాలనీ యూత్, లింగంపల్లి రేయిన్ ట్రీ కమ్యూనిటీ,గోపి నగర్ బజరంగ్ యూత్, ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం గణనాథ మండపాల వద్ద దాదాపు 6 వెల మందికి పైగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాఘవేంద్రరావు, నాగేశ్వరరావు, రంగా గౌడ్, బెజగం కేశవులు, పుట్ట వినయకుమార్ గౌడ్, గోపాల్ యాదవ్, శ్రీనివాస్ నాయి, రవీందర్ రెడ్డి, అల్లూరయ్య, శ్రీనివాసరావు,అరుణ్ గౌడ్, డాకయ్య గౌడ్, కృష్ణ, శ్రీకాంత్ గౌడ్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకుల ను పూజిద్దాం.... పర్యావరణం ను పరిరక్షిద్దాం

పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ విలేజ్, నడిగడ్డ తండా మయూరి నగర్ కాలనీలో గల దివ్య శ్రీ శక్తి అపార్ట్మెంట్స్,ఏఆర్కే టవర్స్, లక్ష్మీస్ ఇంపీరియా అపార్ట్మెంట్స్, శ్రీలగార్డెన్, యూనిటీ ఎనక్లేవ్, ఎస్ఎంఆర్ వినయ్ సిటీ,లక్ష్మీ నగర్ కాలనీ,నైల అపార్ట్మెంట్స్,నాగార్జున ఎనక్లేవ్, అల్లూరి సీతారామరాజు నగర్,మిత్ర పాంచజన్య, కృషి నగర్ కాలనీలలో వినాయక చవితి పర్వదినంను పురస్కరించుకుని వినాయక మండపంల వద్ద నిర్వహించిన పూజ కార్యక్రమంలో గౌరవ తాజా మాజీ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, మీ జీవితంలోని సకల విఘ్నాలను తొలగించి, విజయాలను అందించాలని, సమస్త శుభాలు, సంతోషాలను ప్రసాదించే విఘ్నేశ్వరుడి అనుగ్రహం మీపై ,మీ కుటుంబ సభ్యుల పై ఎల్లప్పుడూ ఉండాలని మనసారా కోరుకుంటూ శ్రీ వినాయకుని ఆశీస్సులతో అందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ వినాయక చవితి పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, మన సంస్కృతి ,సాంప్రదాయాలను కాపాడుకుంటూనే.. పర్యావరణాన్ని పరిరక్షించాలనే ఉన్నతమైన లక్ష్యంతో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మట్టి వినాయకులను పూజించాలని, భక్తితో పాటు ప్రకృతి పట్ల బాధ్యతను కలిగి ఉండడం మనందరి ధర్మం. ఈ వినాయక చవితికి ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనే పూజించి, పర్యావరణహితమైన పండుగను జరుపుకోవాలని పీఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.వినాయక పండుగ సందర్భంగా అన్ని రకాల ఏర్పాట్లు చేయడం జరిగినది అని, ప్రశాంతమైన వాతావరణంలో పండుగ జరుపుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ నియంత్రణ,వినాయక మండపాల వద్ద ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రశాంతమైన వాతావరణం లో పండుగ నిర్వహించుకునేలా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని వినాయక మండపాల నిర్వాహకులకు పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత అని,ప్రతి ఒక్కరు తప్పనిసరిగా మట్టి వినాయకులను పూజించాలని, పాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాల వలన చెరువులు కలుషితం అవుతాయి అని,చెరువులను కలుషితం కాకుండా చూడాలని, చెరువులను సంరక్షించుకోవాలని ,చెరువుల సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, భక్తులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పట్నంలో ఆధ్యాత్మికతతో అలరించిన శ్రీనివాస కల్యాణోత్సవం..

శ్రీ వేంకటేశ్వరస్వామివారి కల్యాణంలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి..

నవరాత్రి వేడుకల్లో భాగంగా గణనాథుడిగా ప్రత్యేక పూజలు..

వేంకటేశ్వరుడి కృప ప్రజలపై ఉండాలని మల్‌రెడ్డి రంగారెడ్డి ఆకాంక్ష...



**ఇబ్రహీంపట్నం సెప్టెంబర్ 19 ప్రజాజ్యోతి:** శ్రీనివాసుని కృపతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ఆకాంక్షించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇబ్రహీంపట్నంలో జేఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీనివాస కల్యాణ మహోత్సవానికి మల్‌రెడ్డి హాజరయ్యారు. జేఆర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన గణేశ్ మండపాన్ని సందర్శించిన ఎమ్మెల్యే... లంబోదరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామివారి కల్యాణాన్ని తిరుమల సంప్రదాయాలను అనుసరిస్తూ, వేదపండితులు నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసేపు శ్రీనివాసుడి సేవలో తరించిన ఎమ్మెల్యే.. ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, ఐశ్వర్యం వెల్లివిరియాలని స్వామివారిని ప్రార్థించారు. ఎంతో భక్తిశ్రద్ధలతో స్వామివారి కల్యాణ మహోత్సవంలో నిర్వహించిన జేఆర్ ఫ్రెండ్స్‌ను అభినందించిన మల్‌రెడ్డి.. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మనలో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు, మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించేందుకు దోహదపడతాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ భాస్కరాచారి ఇబ్రహీంపట్నం ఏసిపి కెపివి రాజు, సిఐ మహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్, మున్సిపల్ కౌన్సిలర్లు ఇందూరి శ్రీనివాస్, రామదాసు నాయక్, ఏఎంసి డైరెక్టర్లు దొంతరమోని రాజు, తాళ్ల మహేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు మహమ్మద్ గౌస్ పాషా, మండల అధ్యక్షులు రావణమోని లింగం, కొంగర డివిజన్ అధ్యక్షులు చెన్నమోని రమేష్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపతిగళ్ల మహిపాల్, రాచర్ల వెంకటేశ్వర్లు, కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, తాళ్ల శ్రీశైలం గౌడ్, సిద్దంకి కృష్ణారెడ్డి మంకాల దాసు, వింజమూరి ప్రేమాకర్ రెడ్డి, ప్రశాంత్ రావు, మహిళ నాయకురాలు జయమ్మ, సత్య రాణి, కోదూరి రమేష్, వరికుప్పల సుధాకర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మండల స్థాయి సమావేశంలో మండిపడ్డ సర్పంచులు

మొయినాబాద్‌లో అభివృద్ధి శూన్యమంటూ ఆవేదన

విద్యుత్ సమస్యలపై మండిపడ్డ సర్పంచులు

ఇందిరమ్మ ఇళ్లపై స్పష్టత ఇవ్వాలని సర్పంచుల ఆరా

వీధి కుక్కలను అరికట్టాలని సర్పంచుల ఆవేదన





**మొయినాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన మండల స్థాయి సమావేశంలో గ్రామాల సమస్యలపై సర్పంచులు అధికారులను ప్రశ్నించారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ కార్యదర్శులు, రెవెన్యూ అధికారులు, ఎంపీడీవో హిమబిందు తదితరులు హాజరయ్యారు. ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సర్పంచులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు ఆశించిన స్థాయిలో జరగడం లేదని పలువురు సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలకు అవసరమైన మౌలిక వసతులు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర అంశాలపై అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పనులు చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ సమస్యలపై మండిపడ్డ సర్పంచులు గ్రామాల్లో తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, దీంతో రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచులు సమావేశంలో పేర్కొన్నారు. విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామాల్లో విద్యుత్ స్తంభాలు, లైన్లకు సంబంధించిన సమస్యలను కూడా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ఇందిరమ్మ ఇళ్లపై స్పష్టత ఇవ్వాలని ఆరా

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి గ్రామాల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సర్పంచులు కోరారు. అర్హుల ఎంపిక, ఇళ్ల మంజూరు, నిర్మాణానికి సంబంధించిన తదుపరి ప్రక్రియపై స్పష్టత ఇవ్వాలని అధికారులను ప్రశ్నించారు. అర్హులైన పేదలకు ఇళ్ల పథకం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

వీధి కుక్కలను అరికట్టాలని ఆవేదన

గ్రామాల్లో వీధి కుక్కల బెడద పెరిగిందని, ప్రజలు ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని సర్పంచులు తెలిపారు. వీధి కుక్కల నియంత్రణకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. గ్రామాల్లో పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో గ్రామాల వారీగా సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు,

# భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి

ప్రజయ్ హోమ్స్ వినాయక మండపంలో గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు





**శామీర్ పేట్ సెప్టెంబర్ 18 (ప్రజా జ్యోతి)** భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరూ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని అలియాబాద్ మున్సిపల్ ఛైర్పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు.వినాయక నవరాత్రులలో భాగంగా శనివారం తుర్కపల్లిలోని ప్రజయ్ హోమ్స్ లో వినాయక మండపాల్లో గణనాథుని దర్శించుకుని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువకులు అందరు భక్తి శ్రద్ధలతో పండుగను శాంతియుత వాతావరణం లో ఆనందంగా నిర్వహించుకోవాలని తెలిపారు.యువకులు ప్రజలు పోలీస్ అధికారులకు సహకరించాలని సూచించారు. మండపాల వద్ద తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు.అనంతరం మలక్ పేట్ రెవిన్యూ పరిధిలోనీ మల్క చెరువును వినాయక నిమర్జనాల కోసం జినోమ్ వ్యాలీ సీఐ గోపగాని గురువయ్య గౌడ్ తో కలిసి చెరువును సందర్శించారు.

# చెరువుకు మరమ్మతులు చేపట్టాలని ఎమ్మెల్యేకు వినతి

సర్పంచ్ సుగుణ సంపత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసిన ముదిరాజులు



**యాచారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** మేడిపల్లి నక్కర్త సర్పంచ్ ముచ్చర్ల సుగుణ సంపత్ ఆధ్వర్యంలో శనివారం ముదిరాజ్ సంఘం నాయకులు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆ నాయకులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ముదిరాజుల జీవనోపాధికి ఊతంగా నున్న చెరువుకు మరమ్మతులు చేపట్టాలని వినతిలో విన్నవించారు. మరమ్మతులలో భాగంగా ఎక్కువ చెరువు లీకేజీలకు గురవుతుందని లీకేజీలను నియంత్రించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు చెరువులో ఏపుగా కంప చెట్లు పెరిగాయని కంప చెట్లను తొలగించాలని విన్నవించారు. చెరువు కట్ట వెడల్పు అతి తక్కువగా ఉండడం వల్ల కలిగే ఇబ్బందులు దృష్ట్యా కట్టను వెడల్పు చేయించాలని వేడుకున్నారు. ఈ మేరకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే నీటిపారుదల అధికారులతో ఫోన్ ద్వారా సంభాషించారు. త్వరలోనే సత్వరమే పనులు ప్రారంభించి సమస్యను పరిష్కరించాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ మేరకు ఎమ్మెల్యేకు ముదిరాజులు కృతజ్ఞతలు తెలిపారు.

# మైసమ్మ అమ్మవారి ప్రాంగణంలో ప్రతిష్టించిన గణేశ లడ్డు లక్ష తొమ్మిది వేలు

1.9 లక్ష తొమ్మిది వేలకు దక్కించుకున్న యు అశోక్ లక్ష్మీ దంపతులు

**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధి లోని హైదర్ నగర్ జాతీయ రహదారి పక్కనగల మైసమ్మ అమ్మవారు (జయదుర్గ అమ్మవారి) ప్రాంగణం లో శుక్రవారం మన ఆలయం లో గల శ్రీ గణపతి స్వామి వారి లడ్డు ను బహిరంగ వేలం వేయగా హైదర్ నగర్ గ్రామం రామ్ నరేష్ నగర్ కా లనీ వాస్తవ్యులైన యు.అశోక్ ,లక్ష్మి ఈ వేలంలో పాల్గొని రూ 1,09,000=00 రూపాయలకు వినాయకుడి లడ్డును కైవసం చేసు కోవడం జరిగిందని ఆలయ పురోహి తులు,నవీన్ కుమార్ స్వామి,చంద్ర శేఖర్ స్వామిలు వారు వేలంలో పాట పాడి తీసుకోవడం జరిగిందన్నారు.

ఈ విషయంలో అశోక్ వారి సతీమణి లడ్డును వేలంపాటలో దక్కించుకోవ డంతో వారి కుటుంబ సభ్యులకు శ్రీ అమ్మవారి స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మైసమ్మ జయదుర్గ ప్రధాన అర్చకులు ఇద్దరు మీడియా ప్రతినిధులతో విషయాన్ని తెలియజేశారు.లక్ష తొమ్మిది వేల రూపాయలకు పలికిన లడ్డు గతం కంటే ఏడాది హైలెట్ గానే వేయడం జరిగిందని పలువురు భక్తులు అభి ప్రాయపడుతున్నట్లు వారు స్పష్టం చేశారు.

# పామెనలో గణనాథునికి ఘన పూజలు

పూజల్లో పాల్గొన్న కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, అనంత్ రెడ్డి, వైభవ్ రెడ్డి

అన్నప్రసాద వితరణలో పాల్గొన్న నాయకులు



**చేవెళ్ల, సెప్టెంబర్19(ప్రజా జ్యోతి);** పామెన 8వ వార్డులో గణనాథుని ఆరవ రోజు పూజలు శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ ధవల్గారి గోపాల్ రెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డా. వైభవ్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వార్డు యూత్ సభ్యులు నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం అందించారు. ఈ కార్యక్రమంలో కృష్ణమోహన్, రవి, నరేందర్ రెడ్డి, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# అక్షరం నేర్పి... జీవితాన్ని తీర్చిదిద్దే శక్తి గురువులది

### విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్న గురువులకు ఘన సత్కారం

**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని బండ రావిరాల గ్రామంలో గ్రామ సర్పంచ్ కంది కంటి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ హై స్కూల్,మండల ప్రాథమిక పాఠశాల ఆవరణలో గురువుల సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. బావి భారత పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్న బండ రావిరాల అధ్యాపక బృందాన్ని శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అబ్దుల్లాపూర్మెట్ తాసిల్దార్ సుదర్శన్ రెడ్డి, బి ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బూడిద రామ్ రెడ్డి, అబ్దుల్లాపూర్ మెట్టు ఎంఈఓ నందిగామ జగదీశ్వర్ ,అబ్దుల్లాపూర్మెట్ ఎస్సై ప్రియాంక రెడ్డి విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించి మెమొంటోలను అందజేశారు.విద్యార్థులతో గంట సమయం గడిపితే మనసుకు ప్రశాంతత లభిస్తుందని వచ్చాను
అబ్దుల్లాపూర్ మెట్టు తహసిల్దార్ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నిత్యం విధి నిర్వహణలో ఎన్నో తలనొప్పులు అలసటలు ఉంటాయని,అందుకే విద్యార్థులతో కలసి ఒక గంట సేపు సమయం గడిపితే అలసట తలనొప్పులు దూరమై మనసుకు ప్రశాంతత లభిస్తుందని ఇక్కడకు వచ్చానన్నారు.ప్రభుత్వ బడులంటే చిన్నచూపు వద్దన్నారు. నేడు గొప్ప స్థాయిలో ఉన్న ఎందరో మహానుభావులు ఒకప్పుడు ప్రభుత్వ బడుల్లో చదువుకున్న వారే అన్నారు. తాను కూడా ప్రభుత్వ బడిలో చదువుకొని నేడు ఈ స్థాయిలో ఉన్నానన్నారు. రైతు నుండి మొదలు శాస్త్రవేత్తల వరకు ప్రభుత్వ బడిలో చదువుకున్నవారే ఉంటారన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో బట్టి పట్టే విధానం తప్ప మరొకటి ఉండదన్నారు.

**విద్యార్థులు డైరీ వ్రాసుకోవడాన్ని దినచర్యగా చేసుకోవాలి**

ప్రతి వ్యక్తి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఒక





ఉన్నతమైన లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని, ఆ లక్ష్యాన్ని నెరవేర్చుకోవడానికి నిరంతరం కృషి చేయాలని బిఆర్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బూడిద రామ్ రెడ్డి అన్నారు. అబ్దుల్ కలాం ఒకే మాట చెప్పేవారని ఏదైనా గొప్ప లక్ష్యాన్ని కలకనాలని,ఆ కలను సాకారం చేసుకోవడానికి నిరంతరం కష్టపడాలని అన్నారు. బిఆర్ఆర్ ఫౌండేషన్ ద్వారా తాము విద్యార్థులకు డైరీలు అందజేయడం జరిగిందని,విద్యార్థులు ఉదయం నుండి రాత్రి పడుకునే వరకు చేసిన పనులను డైరీలో నమోదు చేసుకునే అలవాటును ఏర్పరచుకోవాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు సమయం దొరికినప్పుడు తమ పిల్లల డైరీలు పరిశీలించి దానిపై మీ స్పందన తెలియజేస్తూ సంతకం చేయాలన్నారు. దీనివలన విద్యార్థుల విద్యాభ్యాసం ఎలా ఉందో తెలుసుకొని టీచర్లను అడిగేందుకు ఆస్కారం ఉంటుందన్నారు.6వ తరగతి నుండి 10 సంవత్సరాల పాటు విద్యార్థులు కష్టపడి చదివితే 90 సంవత్సరాలు సుఖంగా జీవించవచ్చు అన్నారు. ప్రభుత్వ బడిలో మౌలిక వసతుల కల్పనకు సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు.

**దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే**

దేశ భవిష్యత్తును దిశా నిర్దేశం చేసేది విద్యార్థులేనని ద మిషన్ పౌండేషన్ వ్యవస్థాపకులు,ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు సర్పంచ్ కంది కంటి విజయ్ కుమార్ చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని,తన ఫౌండేషన్ ద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న బి ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బూడిద రామ్ రెడ్డి గారు అభినందనీయులు అన్నారు.

**బిఆర్ఆర్ ఫౌండేషన్ విద్యార్థులకు బంగారు బాటలు వేస్తోంది**

బి ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బూడిద రామ్ రెడ్డి తన సంస్థ ద్వారా విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని సర్పంచ్ కందికంటి విజయ్ కుమార్ అన్నారు. సర్పంచ్ గా గ్రామంలో మంచినీరు డ్రైనేజ్ రోడ్ల సమస్యలే కాకుండా విద్యార్థుల భవిష్యత్తును కూడా తీర్చిదిద్దే బాధ్యత తనకుందన్నారు. పాఠశాల పెయింటింగ్ అద్భుతమైన కాన్సెప్ట్ ను రూపొందించడంలో అత్యద్భుత ప్రతిభ చూపిన గోవిందు నందిగామ ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్న వంశీ జగత్ స్వప్న డెవలపర్స్, రంగారావు ఉదయ ఇండస్ట్రీస్, శ్రీ బూడిద నందా రెడ్డి బిఎన్ఆర్ ఇండస్ట్రీస్, శ్రీ నరసింహ యాదవ్,తెలంగాణ డెవలపర్స్,జగన్ సప్తగిరి ఇండస్ట్రీస్, గుండ్ల సతీష్ యాదవ్ గ్రామ యువజన నాయకులు, బిక్షపతి యాదవ్ తెలంగాణ డెవలపర్స్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిపిఓ రాకేష్, గ్రామ ఉపసర్పంచ్ దూస శంకర్, పంచాయతీ కార్యదర్శి ఈర్లపల్లి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు సింగు నరసయ్య, ఆంజనేయులు, వార్డు సభ్యులు భరత్ యాదవ్, హరికృష్ణ, కంది కంటి అనూష ప్రవీణ్, భవాని శివ ముదిరాజ్, రమేష్, రాజేష్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, శివశంకర్, కరుణ్, ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి నగర్ డివిజన్లో పలు విఘ్నేశ్వరులను దర్శించుకున్న ఆకారపు అరుణ్ పటేల్

**ఉప్పల్,సెప్టెంబర్19, ప్రజా జ్యోతి** : ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో పలు గణనాథులను దర్శించుకుని మండప నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.
దర్శించుకున్న పలు కాలనీలు.వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ లో వెంకట్ రెడ్డి నగర్ శంకరయ్య గల్లి,రామ్ రెడ్డి నగర్ సీట్ నెంబర్ వన్,బాలకృష్ణ నగర్ కాలనీ,శ్రీనగర్ కాలనీ,బాలకృష్ణ నగర్ ఫేస్ టు,వాసవి నగర్ భరత్ నగర్,రామంతపూర్ మధుర నగర్ కాలనీ వాసులతో అన్నప్రసాద కార్యక్రమం పాల్గొని ముగ్గుల పోటీ డ్రాయింగ్ కాంపిటీషన్ లో మొదటి బహుమతి పాల్గొన్న అందరికీ బహుమతి ఇవ్వడం జరిగింది






గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు కాలనీలలోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పార్టీ శ్రేణుల కోలాహలం... శ్రీధర్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనం

**అబ్దుల్లాపూర్మెట్టు, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** హయత్నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగొని శ్రీధర్గౌడ్ జన్మదిన వేడుకలు శనివారం హయత్నగర్లోని స్వామి శంకర్ ఫంక్షన్ హాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. భారీగా తరలివచ్చిన పార్టీ శ్రేణుల కోలాహలం మధ్య శ్రీధర్గౌడ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎల్బీనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డి శ్రీధర్గౌడ్కు శాలువా కప్పి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీధర్గౌడ్ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ నాయకులు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారని అభినందించారు. ప్రజా సమస్యల పరిష్కారంలోనూ తనవంతు బాధ్యతగా పనిచేస్తున్న శ్రీధర్గౌడ్ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆయన ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని సుధీర్రెడ్డి ఆకాంక్షించారు.అనంతరం శ్రీధర్గౌడ్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్రెడ్డిని శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీస్సులు అందుకున్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పుష్పగుచ్ఛాలు అందజేసి శ్రీధర్గౌడ్కు జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు. ఫంక్షన్ హాల్ పార్టీ శ్రేణుల సందడితో పండుగ వాతావరణాన్ని తలపించింది.ఈ కార్యక్రమంలో హస్తినాపురం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆందోజు సత్యం చారి, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు మల్లారెడ్డి, నాగోల్ డివిజన్ అధ్యక్షుడు చిరంజీవి, చంపాపేట్ డివిజన్ అధ్యక్షుడు రాజిరెడ్డి, గడ్డి అన్నారం డివిజన్ అధ్యక్షుడు శ్రీశైలం యాదవ్, కొత్తపేట్ డివిజన్ అధ్యక్షుడు రాహుల్తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ లో పలు గణనాథులను దర్శించుకున్న రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్,సెప్టెంబర్19, ప్రజా జ్యోతి** : ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి ఉప్పల్ లోని గణేష్ ఉత్సవాలలో పాల్గొన్నారు.కాలనీలు .
స్వరూప్ నగర్ శ్రీకర అపార్ట్మెంట్,సౌత్ స్వరూప్ నగర్ బర్ల కృష్ణ,న్యూ భరత్ నగర్,బీరప్ప గడ్డ,భరత్ నగర్ శక్తి గణపతి యూత్ అసోసియేషన్ రాఘవేంద్ర నగర్ కాలనీ, సత్య నగర్ హనుమాన్ టెంపుల్,సాయి రామ్ నగర్ కాలనీ, విజయపు రి కాలనీ వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు కాలనీలలోని గణనాథులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం వినాయక మండపాల నిర్వాహకులు రజిత పరమేశ్వర్ రెడ్డి ని శాలువాతో సత్కరించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కాలనీ వాసుల
తో పాటు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# గణనాథుని ఉత్సవాల్లో మతసామరస్యం

### అబ్దుల్ గని ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ
### మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిందన్న చైర్పర్సన్ సమత వెంకట్ రెడ్డి



**చేవెళ్ల, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):** గణనాథుని ఉత్సవాల్లో మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే ఘటన ఊరెళ్ల 1వ వార్డులో చోటుచేసుకుంది. కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు అబ్దుల్ గని గణనాథుని ఆరవ రోజు ఉత్సవాల సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్పర్సన్ దేవర సమత వెంకట్రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ సమత మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీ నాయకుడు అబ్దుల్ గని గణనాథుని ఉత్సవాల్లో అన్నప్రసాద వితరణ చేపట్టడం అభినందనీయమని, ఇది మతసామరస్యానికి చక్కటి నిదర్శనమని అన్నారు. పండుగలు ప్రజల మధ్య ఐక్యతను పెంపొందించేలా ఉండాలని పేర్కొన్నారు. గణనాథుని ఉత్సవాల సందర్భంగా ముస్లిం నాయకుడు అన్నప్రసాద వితరణ చేపట్టడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శైలజ ఆగిరెడ్డి, కోఆప్షన్ సభ్యుడు చాన్పాషా, మాజీ ఎంపీపీ కర్నె శివప్రసాద్ పాల్గొన్నారు.


# నగరంలో కోహిరా ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ తొలి షోరూమ్ ప్రారంభం




**సోమాజిగూడ,సెప్టెంబర్19(ప్రజాజ్యోతి)** : ల్యాబ్ గ్రోన్ డైమండ్ జ్యువెలరీ బ్రాండ్ కోహిరా ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ హైదరాబాద్లో తన తొలి ఎక్స్క్లూజివ్ షోరూమ్ను ప్రారంభించింది. సోమాజిగూడలో ఏర్పాటు చేసిన ఈ షోరూమ్తో దేశవ్యాప్తంగా 12వ కోహిరా షోరూమ్ అని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ నవకార్ జువెల్స్ భాగస్వామ్యంతో ఈ షోరూమ్ను ఏర్పాటు చేశారని తెలిపారు. అనిల్ గాంధీ, కళా గాంధీ ఫ్రాంచైజీ యజమానులుగా కార్యకలాపాలను నిర్వహించనున్నారని అన్నారు. ఆధునిక డిజైన్లు, నైపుణ్యంతో కూడిన తయారీ, ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ ప్రత్యేకతలను వినియోగదారులకు పరిచయం చేసేలా షోరూమ్ను ఆధునిక, ఆహ్లాదకర వాతావరణంలో తీర్చిదిద్దారు. సాంకేతికత, డిజైన్తో పాటు వజ్రాల మెరుపును అందించేలా కోహిరా కలెక్షన్లను రూపొందించినట్లు తెలిపారు. అలాగే కోహిరా నిర్వహిస్తున్న దేశవ్యాప్త గ్రాండ్ లక్కీ డ్రా లో వినియోగదారులు పాల్గొనే అవకాశం ఉంది. ఇందులో 10 కార్లను గెలుచుకునే అవకాశం కల్పిస్తున్నారు. రూ.25,000 కొనుగోలుకు ఒక కూపన్, రూ.50,000కు రెండు కూపన్లు, రూ.1,00,000 కొనుగోలుకు నాలుగు కూపన్లు అందిస్తారు. అధిక కొనుగోళ్లకు అనుగుణంగా అదనపు కూపన్లు లభిస్తాయని తెలిపారు.

# తాటికుంట మైసమ్మ దేవాలయాన్ని పునఃప్రారంభించాలి

### కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి వినతి అందజేత
### సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో వినతి
### భక్తుల పాలిట కొంగు బంగారంగా వెలిసిన ఆలయం



**యాచారం, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** ప్రజల భక్తుల సందర్శనార్థం అతి పురాతన తాటికుంట మైసమ్మ దేవాలయాన్ని పునః ప్రారంభించాలని కోరుతూ సర్పంచ్ నీలం ఝాన్సీ రమేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర బిజెపి నాయకులు కొప్పు భాష ఇతరులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి అందజేశారు. ప్రజల పాలిట కొంగుబంగారంగా వెలసిన తాటికుంట మైసమ్మ దేవాలయాన్ని భక్తజన సందోహం సందర్శించేవారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఈ క్రమంలో ఆలయంలో విగ్రహం చోరీ జరగడంతో ఆలయం మూసివేసి ఉండడంతో భక్తజనం ఇబ్బందులు పడుతున్నారని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే జిల్లా అటవీ అధికారికి ఫోన్ చేసి మాట్లాడారు. అమ్మవారి సందర్శన కోసం ఇక్కడి ప్రజలు భక్తులు ఇబ్బందులు పడుతున్నారని సత్వరమే సత్వరమే గుడిని ప్రారంభించే సన్నాహక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ మేరకు సర్పంచ్ గ్రామ ప్రజలు హర్షణ వ్యక్తం చేశారు.

## పట్టుతో బంగారం పండిస్తున్న కోరింతకుంట తండా రైతులు

తలకొండపల్లి సత్తా చాటిన కోరింతకుంట గ్రామ పట్టు పరిశ్రమ రైతులు

అభినందనలు తెలిపిన తమిళ మంత్రి పి.మధన్ రాజా,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**తలకొండపల్లి,సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** ఒకప్పుడు వలసలకు,కరువుకు కేరాఫ్ గా ఉన్న తలకొండపల్లి మండలం ఇప్పుడు పట్టు పరిశ్రమకు కేరాఫ్ గా మారింది.దీనికి ప్రధాన కారణం కోరింతకుంట గ్రామంలో ఏర్పాటైన సెరికల్చర్ రిసోర్స్ సెంటర్ గా చెప్పుకోవచ్చు.ఈ సెంటర్ సాధించిన విజయాలను చూసేందుకు తమిళనాడు రాష్ట్ర గ్రామీణ పరిశ్రమలు మరియు ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి పి.మధన్ రాజా శనివారం స్వయంగా తరలివచ్చారు.ఉదయం 11 గంటలకు కోరింతకుంట చేరుకున్న మంత్రికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,సెరికల్చర్ అధికారులు,రైతులు ఘన స్వాగతం పలికారు.మొదట సెరికల్చర్ రీసోర్చ్ లో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను మంత్రి తిలకించారు.అక్కడ మల్బరీ నర్సరీ నుండి పట్టు సాగు తయారీ వరకు ఉన్న ప్రాసెస్ ను వివరించారు.అనంతరం గ్రామంలో శక్రు నాయక్ స్వయంగా నిర్వహిస్తున్న 2 ఎకరాల మల్బరీ తోటను సందర్శించారు.తోటలో ఆకు కోత,ఎరువుల వాడకం,నీటి యాజమాన్యంపై రైతులను అడిగి తెలుసుకున్నారు.పక్కనే ఉన్న పట్టు పురుగుల పెంపక షెడ్ లోకి వెళ్లి ఉష్ణోగ్రత,తేమ పాటించే విధానాన్ని పరిశీలించారు.షెడ్ లో ఉన్న పట్టు కాయలను చేతిలోకి తీసుకుని నాణ్యతను పరీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "తలకొండపల్లి మండలం పట్టు పరిశ్రమలో మోడల్గా అద్భుతంగా ఉందని పేర్కొన్నారు.తక్కువ పెట్టుబడి,తక్కువ నీరు,తక్కువ స్థలంలో ఎక్కువ ఆదాయాన్ని ఉందే విధంగా పట్టు సాగు ఎంతో లాభదాయకంగా ఉందని రైతులకు సూచించారు.తమిళనాడు రాష్ట్రంలోని ధర్మపురి,సేలం,తిరువణ్ణామలై జిల్లాల్లో ఇదే మోడల్ ను ప్రవేశపెడతాని ప్రశంసించారు.ప్రత్యేకంగా సెరికల్చర్ రీసెర్చ్ హెడ్ ముడావత్ శక్రు నాయక్ ను మంత్రి అభినందించారు. ఒక వ్యక్తి సంకల్పిస్తే ఒక మండలాన్నే మార్చవచ్చని శక్రు నిరూపించారని పేర్కొన్నారు.2017లో ఒక్క షెడ్ తో మొదలుపెట్టి నేడు 120 షెడ్ల నిర్మాణానికి కారణమయ్యారని కొనియాడారు.150 మంది యువ రైతులకు ఉపాధి కల్పించారని తెలిపారు.రోజు ఉదయం 5 గంటల నుండే రైతుల పొలాల్లో తిరుగుతూ సలహాలు ఇవ్వడం గొప్ప విషయం" అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ...శక్రు నాయక్ తెలంగాణ సెరికల్చర్ కు రోల్ మోడల్ అని ప్రశంసించారు.అతని కృషిని గుర్తించి ప్రభుత్వం తరపున మరో 50 షెడ్లకు 70% సబ్సిడీ ఇస్తుందని పేర్కొన్నారు.కోరింతకుంటను రాష్ట్రంలోనే మొదటి సెరికల్చర్ విలేజ్ గా ప్రకటించేందుకు ప్రయత్నిస్తాం అని హామీ ఇచ్చారు.తమిళనాడు నుండి వచ్చిన 12 మంది ఉన్నతాధికారుల బృందం జాయింట్ డైరెక్టర్ ఎస్.పొన్మారి,ఆర్జెడి వి.ఇళయరాజా,డా.అబ్దుల్ ఫారూక్ తదితరులు ప్రతి అంశాన్ని వీడియోలు తీసి,నోట్స్ రాసుకున్నారు.వారు తమ రాష్ట్రంలో రైతులకు చూపించేందుకు డాక్యుమెంటరీ తీస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జేడీ లత,సైంటిస్టులు తిరుపం రెడ్డి,భువన,రాఘవేందర్,ఏడీ మహిపాల్,ఎస్ఓ సందీప్,రమాదేవి,శోభ,డా.హేమ్ లాల్ పాల్గొని సాంకేతిక అంశాలను వివరించారు.స్థానిక సర్పంచ్ సరోజ, రైతులు రాజు,చరణ్,శంకర్,మల్లేష్,రమేష్ తమ అనుభవాలను మంత్రికి వివరించారు.గతంలో వరి,పత్తితో నష్టపోయామని,ఇప్పుడు పట్టుతో నెలకు రూ.40 వేల నుండి రూ.60 వేల వరకు లాభం వస్తుందని చెప్పారు.చివరిగా మంత్రి మాట్లాడుతూ తమిళనాడు తెలంగాణ మధ్య సెరికల్చర్ లో ఒప్పందం కుదుర్చుకుంటామని,రెండు రాష్ట్రాల రైతులు ఒకరి నుండి ఒకరు నేర్చుకోవాలని పిలుపునిచ్చారు.

## గణపయ్య అనుగ్రహంతోనే సమస్త శుభాలు

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

కొత్తూరులో పోలీస్ స్టేషన్ పక్కన డ్రైవర్ లక్ష్మణ్ వినాయక మండపంలో జరిగిన పూజా కార్యక్రమానికి

మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు





**కొత్తూరు సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** గణపయ్య అనుగ్రహంతోనే సమస్త శుభాలు కలగాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు.శనివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్ స్టేషన్ పక్కన నవభారత్ యూత్ అసోసియేషన్ లక్ష్మణ్ వినాయక మండపం వద్ద ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఏ శుభకార్యం తలపెట్టినా,ఏ నూతన పనిని ప్రారంభించిన అందరికంటే ముందుగా పూజలందుకునే ఆదిదేవుడు విఘ్నేశ్వరుడని,మన జీవితంలో ఎదురయ్యే ఎటువంటి అడ్డంకులనైనా తొలగించి,విజయ తీరాలకు చేర్చే శక్తి గణనాథునికే ఉందని. బుద్ధికి,సిద్ధికి అధిపతి అయిన ఆ లంబోదరుని అనుగ్రహం ఉంటే కొండంత కష్టమైన మంచులా కరిగిపోతుందని భక్తుల బలమైన నమ్మకమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జట్ట కుమార్,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ మామిళ్ల విఠల్,మాజీ కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు రవి నాయక్,యూత్ సభ్యులు యాదగిరి,సురేష్,శ్రీనివాస్, శ్రీను,సురేష్,రాజేందర్ రెడ్డి, రూప్సింగ్ నాయక్, సుమన్, రాఘవేందర్,దివాకర్,శ్రీకృష్ణ, శ్యామ్,మహేందర్,రాజు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టు ఫోరం 11వ మహాసభలను విజయవంతం చేద్దాం




**బోయిన్ పల్లి, సెప్టెంబర్ 19(ప్రజా జ్యోతి):**దళిత జర్నలిస్టులకు సంక్షేమ పథకాల్లో మొదటి ప్రాధాన్యత కల్పించాలని సీనియర్ జర్నలిస్ట్ ఇప్పల రాములు ప్రభుత్వాన్ని కోరారు. దళిత జర్నలిస్ట్ ఫోరం ఆధ్వర్యంలో వచ్చే నెల 7న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న 11వ మహాసభల వాల్ పోస్టర్ను శుక్రవారం మారేడ్పల్లిలో దళిత జర్నలిస్టులతో కలిసి ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇప్పల రాములు మాట్లాడుతూ.. దళిత జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గత 11 ఏళ్లుగా దళిత జర్నలిస్టుల హక్కుల కోసం పోరాడుతూ, వారికి అండగా నిలుస్తున్న ఫోరం జాతీయ అధ్యక్షుడు కశాపోగు జాన్సు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీసాల ఎల్లేష్ మాట్లాడుతూ దళిత జర్నలిస్టులకు రూ.12 లక్షల ఆర్థిక సహాయం, హెల్త్ కార్డులు, ఇళ్ల స్థలాలు, సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మహాసభలకు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, వివేక్, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరుకానున్నట్లు తెలిపారు. దళిత జర్నలిస్టుల హక్కులు, సమస్యలు, సంక్షేమ పథకాలపై మహాసభలో చర్చించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి, రాజశేఖర్, రఘురాజు, రాయుడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జడ్పీ సీఈవో సుధీర్



**మోమినిపేట్ సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి )** ప్రభుత్వ పథకాలు ఆయా గ్రామాల అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్లి గ్రామాల్లో సమస్యలు లేకుండా చూసే బాధ్యత సర్పంచ్ కార్యదర్శులు ఆయా శాఖల అధికారులు బాధ్యత వహించాలని జడ్పీ సీఈవో సుధీర్ పేర్కొన్నారు . శనివారం మోమినిపేట మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సృజన సాహిత్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా జెడ్పి సీఈవో సుధీర్, మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో మంజూరైన డ్వాక్రా భవనాలను, అంగన్వాడి కేంద్రాలు, వర్క్ షెడ్లు, పల్లె దవాఖానాలను ఈనెల లోపు త్వరితగతిన పూర్తి చేయాలని వారు ఆదేశించారు సర్పంచుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని మండల సమక్ష సమావేశాలు ఎందుకు ఏర్పాటు చేస్తున్నారని రాష్ట్ర సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి రామకృష్ణ సభ దృష్టికి తెచ్చారు ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ . ప్రభుత్వం మంజూరు చేసిన మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లను సకాలంలో పూర్తి చేసే విధంగా ఆయా గ్రామాల సర్పంచులు కార్యదర్శులు ప్రోత్సహించాలన్నారు ఆయా శాఖల అధికారులు పలు అంశాల అభివృద్ధి పైన సభలోవివరించారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సదానందం మండల తాసిల్దార్ మునీరుద్దీన్, ఎంపీ ఓ సంజయ్ కుమార్. ఏవో రామకృష్ణారెడ్డి, ఏపిఎం మధుకర్,ఏపీవో శంకర్ మండల సర్పంచ్ల సంఘ అధ్యక్షులు కోస్గి సురేందర్, ఆయా శాఖల మండల శాఖ అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గట్టు ఇప్పలపల్లిలో గణనాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి





**తలకొండపల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి):** మండలంలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ఈతరం యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలోని గణనాథుని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో యువకులు ఐక్యతతో గణేష్ ఉత్సవాలను నిర్వహించడం అభినందనీయమని, యువసేన సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నరసింహ, కాంగ్రెస్ పార్టీ తలకొండపల్లి మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, గాదె రేన్ రెడ్డి, మిన్నాల డేవిడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇంద్రకంటి శివకుమార్, మాజీ వార్డు మెంబర్ నరేందర్ గౌడ్, ప్రశాంత్ రెడ్డి, అంజయ్య, రాజశేఖర్, శీను, మల్లేష్, కిషన్, మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.ఈతరం యువసేన కమిటీ సభ్యులు చెన్నయ్య, వరుణ్ రాజ్ గౌడ్, రాహుల్, సురేష్, నాగరాజ్, నవీన్ గౌడ్, వినయ్, వెంకటేష్, శ్రీకాంత్, రామకృష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## హాఫీజ్‌పేట్ ఘటన.. మహిళపై దాడి చేసిన హోంగార్డు అరెస్టు




**హైదరాబాద్ సెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి )** : హాఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ సమీపంలో ఒక మహిళపై దాడి చేసిన వ్యక్తిని తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హోంగార్డు ఆనంద్‌గా అధికారులు గుర్తించారు. ప్రస్తుతం హాఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్‌లో డిప్యూటేషన్‌పై అతడు విధులు నిర్వహిస్తున్నాడు.ఈ ఘటనకు సంబంధించి హోంగార్డు ఆనంద్‌పై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. పోలీసులు అతడిని అరెస్టు చేశారు. ఈ ఘటన జరిగిన వెంటనే రైల్వే అధికారులు అతడిని తిరిగి తెలంగాణ పోలీస్ శాఖకు పంపించేశారు. అంతేకాకుండా, అతడిపై కఠినమైన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని దక్షిణ మధ్య రైల్వే అధికారులు స్పష్టం చేశారు. శుక్రవారం రైల్వే స్టేషన్ సమీపంలో మహిళతో వాగ్వాదానికి దిగిన హోంగార్డు, ఆమెపై విచక్షణారహితంగా దాడి చేశాడు. ఈ దారుణ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు ప్రస్తుతం సేకరిస్తున్నారు. ఈ ఘటనపై మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. పోలీసుల ప్రవర్తన అత్యంత దారుణంగా ఉందని ఆయన మండిపడ్డారు.

## జై బోలో గణేష్ మహరాజ్ కి జై మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



**ఉప్పల్,సెప్టెంబర్ 19, ప్రజా జ్యోతి** ఉమ్మడి చిల్కానగర్ డివిజన్లోని చిలుక నగర్, బీరప్ప గడ్డ డివిజన్లోని పలు వినాయక మండపాలలో విగ్నేశ్వరుని ప్రత్యేక పూజలో పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్. అనంతరం వారు మాట్లాడుతూ మండపాల నిర్వహకులు నవరాత్రి ఉత్సవాలలో ఎంతో అంగరంగ వైభవంగా ఏర్పాటు చేస్తున్నారని ప్రతి మండపము దగ్గర అన్నదాన కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని, కాలనీలలో బస్తీలలో సోదర భావాన్ని పెంపొందించే విధంగా వినాయక మండపాలు దోహదపడుతున్నాయని కొనియాడారు. అనంతరం మండప నిర్వహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో వినాయక మండప నిర్వాహకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఈటలతో కలిసి గణనాథుని దర్శించుకున్న కళ్లెం



అబ్దుల్లాపూర్‌మెట్టు, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి): గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి శనివారం పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించారు. ఆయా మండపాల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.హైకోర్టు కాలనీ డివిజన్‌లోని కమలనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపంతో పాటు లెక్చరర్ కాలనీలోని బీజేవై యూత్ అసోసియేషన్, లెక్చరర్ కాలనీ కమ్యూనిటీ హాల్, సరూర్‌నగర్‌లోని జ్యోతి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించారు. అనంతరం బాలాపూర్‌లో గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.అలాగే ఎంఈ గార్డెన్స్‌లో నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, భక్తులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న నవజీవన్‌రెడ్డి.. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana.
Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# కుల్కచర్ల మండల కేంద్రంలో శివాజీ క్లబ్ ఆధ్వర్యంలో విజయవంతంగా వినాయకుని నిమజ్జనం కార్యక్రమం

పెద్ద సంఖ్యలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు యువకులు





**కుల్కచర్ల మండలం సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)**కుల్కచర్ల మండల కేంద్రంలో మధ్యగేరిలో శివాజీ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని నిమజ్జనం శోభయాత్ర అంగరంగ వైభంగా సాగింది ఐదు రోజులుగా పూజలు అందుకున్న గణనాథుడు ఈరోజు నిమజ్జనం కావడానికి బయలుదేరారు ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ భీమ్ రెడ్డి బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రహ్లాద రావు స్థానిక సర్పంచ్ వార్వాల అంజలయ్య ఉప సర్పంచ్ విజయ్ బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేష్ మాజీఎంపిటిసి ఆనందం మూడో వార్డు మెంబర్ గొల్ల ఉదయ్ కర్రే వినోద్ గొల్ల నారాయణ కేశవులు నరేష్ అరవింద్ శ్రీకాంత్ గ్రామ ప్రజలు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## రేపే కొడంగల్ (కోస్గి) పాంచజన్య సంకల్ప సభ

**సబ్బండ వర్గాలు సకల జనుల వికాసం,**
**సాధికారత తో కూడిన బహుజన తెలంగాణ**
**సాధనకు బ్లూ ప్రింట్ ప్రకటించనున్న పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత**

**హైదరాబాద్** : కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో తెలంగాణ రక్షణ సేన పాంచజన్య సంకల్ప సభ తెలంగాణ రక్షణ సేన పార్టీ ఏర్పాటు తర్వాత రెండోసారి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో పర్యటించనున్న పార్టీ చీఫ్ కల్వకుంట్ల కవిత గారు మే 8న షాద్ నగర్ సమీపంలోని చౌదరిగూడెం లో పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు సాధన సభ నిర్వహించిన కల్వకుంట్ల కవిత గారు రాజకీయ పార్టీ స్థాపించి కృష్ణా జలాల్లో తెలంగాణకు, ఉమ్మడి పాలమూరు జిల్లాకు జరుగుతున్న అన్యాయంపై గొంతెత్తిన కల్వకుంట్ల కవిత గారు జోగులాంబ అమ్మవారు ఆశీస్సులతో రాజకీయంగా మొదటి అడుగు వేసిన కల్వకుంట్ల కవిత గారు బహుజన తెలంగాణ సాధన కోసం ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం కొడంగల్ వేదికగా పాంచజన్య సంకల్ప సభ నిర్వహిస్తున్నారు కోస్గి కాలేజీ గ్రౌండ్ లో ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు పాంచజన్య సంకల్ప సభ ప్రారంభమవుతుంది 2009లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి పాలమూరు గడ్డ ఊపిరినిచ్చింది .. ఆ రోజు కల్వకుంట్ల కవిత గారు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పర్యటించి తెలంగాణ ఉద్యమ దీపాన్ని వెలిగించాలని ప్రజలకు అప్పీల్ చేశారు.. ప్రజలు తెలంగాణ ఉద్యమ నాయకత్వాన్ని ఆశీర్వదించి ఢిల్లీకి పంపితే దశాబ్దాల ఆకాంక్ష అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలు, సకల జనులకు ఆశించిన స్థాయిలో అభివృద్ధి ఫలాలు అందలేదు.. ఆర్థిక అసమానతలు మరింతగా పెరిగాయి.. పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ కృష్ణా జలాల దోపిడీని మరింత యథేచ్ఛగా కొనసాగిస్తోంది.. ఈ పరిస్థితుల్లో బహుజన తెలంగాణ సాధన ద్వారా సబ్బండ వర్గాలు, సకల జనుల వికాసం సాధికారత సాధించాలనే లక్ష్యంతో కవిత అడుగులు వేస్తున్నారు పాలమూరు జిల్లా నుంచి గెలిచి రాష్ట్ర పాలన సాగిస్తున్నా ఈ గడ్డకు వచ్చిన ప్రయోజనం ఏమీ లేదు.. ఇదే విషయాన్ని పాలమూరు గడ్డ మీది నుంచి.. కొడంగల్ అడ్డా మీది నుంచి ప్రజలకు చాటి చెప్పేందుకు కవిత గారు ఇక్కడికి వస్తున్నారు

## ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన చౌటుప్పల్ పోలీసులు

**చౌటుప్పల్ :** చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉుూా మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు, చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మన్మధ కుమార్ ఆధ్వర్యంలో, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది మరియు సాయుధ బలగాల సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ తంగడపల్లి విలేజ్ నుండి తంగడపల్లి చౌరస్తా వరకు నిర్వహించడం జరిగింది.

రానున్న వినాయక నిమజ్జన కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజల్లో భద్రతా భావాన్ని కల్పించడం, శాంతిభద్రతలను పరిరక్షించడం మరియు నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని తెలియజేయడం జరిగింది.

## చెరువులో కుంటల్లో జాగ్రత్తగాగణపతి విగ్రహమూర్తులను నిమర్జనాలు చేయండి.

**ఎస్ఐ మధుసూదన్ రెడ్డి.**

**సంగారెడ్డి** : సంగారెడ్డి మండలం రూలర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గణపతిమండపనిరువకులు మండల ప్రజలకు తమ గ్రామాల వద్ద తమ ఇంటి వద్ద ఏర్పాటుచేసిన గణేష్ విగ్రహ మూర్తులను నిమర్జనాల సందర్భంగా నిమజ్జనాలు చేసేటప్పుడు గ్రామంలో ఊరేగింపు చేస్తున్నప్పుడు విద్యుత్ తీగల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోండి నిమజ్జనం చేసేటప్పుడు చెరువులో కుంటల్లో జాగ్రత్తగా ఆ విగ్రహమూర్తులను నిమర్జనాలు చేయండి లోతు తెలవక నీటిమట్టంలో మునిగిపోయే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోండి చదువుకునే విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి డీజే లకు ఎలాంటి అనుమతి లేదు సౌండ్ సిస్టం ఇతరులకు ఇబ్బంది అవకాశం ఉన్నందున పోలీసు వారి సూచనలు పాటించాలనితెలియజేస్తున్నాను.సంగారెడ్డి.రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మధుసూదన్ రెడ్డి

## వివేకానంద నగర్ డివిజన్లో పలు మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసిన మాజీ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు...

**కూకట్పల్లి** : శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని పలు కాలనీ లలో వెల్ఫేర్ అసోసియేషన్ ల వారు ఏర్పాటు చేసినటువంటి వినాయక మండపాల దగ్గర మాజీ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు విగ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోజా దేవి మాట్లాడుతూ, వినాయక చవితి

# ఘనంగామొరంగ పల్లిలో చంద్రప్రియ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చంద్రప్రియ అనిల్ జన్మదిన వేడుకలు .



**మోమిన్ పేట్ సెప్టెంబర్19 ప్రజా జ్యోతి )** చంద్ర ప్రియ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చంద్రప్రియ అనిల్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని శనివారంమండల పరిధిలోని మొరంగ పల్లి గ్రామస్తులు మహిళలఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు డాక్టర్ చంద్రశేఖర్ తొ కలిసి చంద్రప్రియ జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసిఘనంగా నిర్వహించారు. జన్మదినం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వికారాబాద్ బృంగి పాఠశాల చైర్మన్ ప్రమీలమాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య సర్పంచ్ అరుణ బి చ్చయ్య మాజీ సర్పంచ్. పి శ్రీనివాస్ రెడ్డి నాయకులు మధుసూదన్ రెడ్డి బి చ్చి రాములు యువజన సంఘాలు వివిధ గ్రామాల నాయకులు మహిళలు గ్రామస్తులు ఫౌండేషన్ సభ్యులు బుచ్చిరెడ్డి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీలపై దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

-కులహంకారంతో విర్రవీగితే ఊరుకోం
-ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు
-పరామర్శించిన సిపిఎం, పిహెచ్పిఎస్, ప్రజా సంఘాల నాయకులు





తాండూరు సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి :- ఎస్సీలపై అకారణంగా దాడి చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం, పి హెచ్ పి ఎస్, కెవిపిఎస్ నాయకులు కే శ్రీనివాస్, పెద్దోళ్ళ ఆనంద్ కుమార్, ఉప్పలి మల్కయ్య లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాలాల్ మండలం, గంగాసాగర్ గ్రామంలో శుక్రవారం రోజు జరిగిన వినాయక నిమజ్జనోత్సవ వేడుకలకు దళితులు రావొద్దని కొంతమంది వ్యక్తులు కుల అహంకారంతో గ్రామానికి చెందిన ముగ్గురు దళితులపై కత్తులతో విచక్షణారహితంగా దాడి చేసి, శరీర భాగాలపై గాయపరిచిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఇది కేవలం వ్యక్తులపై దాడి కాదు, రాజ్యాంగం కల్పించిన సమానత్వాన్ని, మానవ హక్కులను కాలరాయడమేనని మండిపడ్డారు. ఇలాంటి కుల దురహంకార దాడులు పునరావృతం కాకుండా నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు.అలాగే గాయాలకు గురైన బాధితులకు మెరుగైన వైద్య సహాయం అందించి, ప్రభుత్వం తరపున న్యాయం చేయాలన్నారు.అదేవిదంగా భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ శాఖ తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులను పరామర్శించిన వారిలో ప్రజా హక్కుల పోరాట సమితి జిల్లా ఇన్చార్జి దోర్నాల మల్లేశం, పలు సంఘాల నాయకులు ఉన్నారు.

## మంతన్ గౌడ్ తాండ ఉద్యోగస్తుల సేవా కార్యక్రమాలు

వృద్ధులు, నిరుపేద విద్యార్థులు, పేద కుటుంబాలకు ఆర్థిక చేయూత





**బషీరాబాద్ సెప్టెంబర్ 19 ప్రజా జ్యోతి:** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం మంతన్ గౌడ్ తాండకు చెందిన గోపాల్, మాన్య రమేష్ తదితర ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు కలిసి స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు.స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తాండ బస్టాండ్, గ్రామపంచాయతీ కార్యాలయం, దేవాలయం తదితర ప్రాంతాల్లో వృద్ధులు, ప్రజలు కూర్చునేందుకు బెంచీలను ఏర్పాటు చేశారు. అలాగే నిరుపేద విద్యార్థులకు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. నిరుపేద కుటుంబాల్లో అంత్యక్రియలకు కూడా తమవంతుఆర్థిక సహకారం అందిస్తున్నట్లుతెలిపారు.

సమాజంలోఆర్థికంగా వెనుకబడిన వారికి అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు తెలిపారు. భవిష్యత్తులోనూ అవసరమైన వారికి తమ వంతు సహాయం అందిస్తూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ఉద్యోగస్తులు రిటార్డ్ ఉద్యోగస్తులు అండగా ఉంటామని పేర్కొన్నారు. సోమ్లా బి నాయక్ గోపాల్ చావన్ మాన్య సురేందర్ రమేష్ టీచర్ ప్రేమ్ సింగ్ చావన్ లక్ష్మణ్ రాథోడ్, రాము నాయక్ పండరి సీతారాం రాథోడ్ సురేష్ విటల్ ఫుల్ సింగ్ సంతు చావన్ రాజు రాథోడ్ రాజు చావన్ గోపీచవన్ మోహన్ హీరూ నరేష్ రాథోడ్ రోహిత్ చావన్ రమేష్ కుమార్ చావన్ రఘు చావన్ అక్షయ్ చావన్ రవి చావన్ రమావత్ సురేష్ జాదవ్ రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగి సర్కిల్‌లో బరితెగిస్తున్న అక్రమార్కులు

నేక్నంపూర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీ 6 కోట్ల విలువ చేసే 400 గజాల పార్కు స్థలం కబ్జా
ఇలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపట్టిన కబ్జారాయుడు
మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన స్థానికులు
అక్రమ నిర్మాణంపై నార్సింగి సర్కిల్ అధికారులు కొరడా
అక్రమ నిర్మాణాన్ని జెసిబిలతో కూల్చివేసిన అధికారులు





**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి)** అధికారులు, స్థానిక నాయకుల అండదండలు ఉంటే ఏదైనా కబ్జా చేసి నిర్మాణాలు చేపడతాం అనే రీతిలో కబ్జా రాయళ్లు ఏకంగా 6 కోట్ల విలువ చేసే పార్కు స్థలాన్ని కబ్జా చేసి అక్రమ నిర్మాణాలకు తెరలేపి మున్సిపల్ అధికారులకే సవాలు విసిరిన ఘటన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నార్సింగ్ సర్కిల్ లో జరిగింది.నార్సింగి సర్కిల్ నేక్నాపూర్ డివిజన్ వెంకటేశ్వర కాలనీలో పార్కు స్థలాన్ని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఏకంగా కబ్జా చేసి పార్కు స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపట్టారని గతంలో అనేకమార్లు మున్సిపల్ అధికారులు ఫిర్యాదు చేశారు.

దీనితో రంగంలోకి దిగిన నార్సింగి సర్కిల్ మున్సిపల్ అధికారులు శనివారం వెంకటేశ్వర కాలనీ లో సర్వే నెంబర్ 22 నుంచి 26 లో పార్కు ఉంది. పార్కు స్థలానికి సంబంధించిన 400 గజాల స్థలాన్ని ఓ వ్యక్తి కబ్జా చేసి 8 షటర్లు కమర్షియల్ గా నిర్మించాడు. వాటిని చాలాకాలంగా అద్దెకు ఇచ్చి డబ్బులు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ స్థలం సుమారు 6 కోట్లకు పైగా ఉంటుంది. ఈ నేపథ్యంలో ఫిర్యాదులు రావడంతో టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం రంగంలోకి దిగారు.నార్సింగి సర్కిల్ ఏసిపి ప్రసీద, టిపిఎస్ రమేష్ ఆధ్వర్యంలో జెసిబి లతో షెటర్లను నేలమట్టం చేశారు. ఎవరైనా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే ఊరుకునేది లేదని కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు.

## గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు : ఎమ్మెల్యే శ్రీగణేష్





**సికింద్రాబాద్, సెప్టెంబర్ 19 (ప్రజా జ్యోతి):**గణేష్ చతుర్థి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు రాత్రి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాలను సందర్శించారు. గాంధీనగర్, లలితానగర్ కాలనీ, సుమన్ కాలనీ, వెస్ట్ మారేడుపల్లి, మట్ఫోర్డ్ హట్స్ ప్రాంతాల్లోని మండపాలను సందర్శించి గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మండపాల నిర్వాహకులు, భక్తులతో ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆత్మీయంగా ముచ్చటించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచించారు.గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ ఆకాంక్షించారు.

## భక్తిశ్రద్ధలతో అన్నదాన కార్యక్రమం



**బోయిన్‌పల్లి, సెప్టెంబర్ 19 (ప్రజాజ్యోతి): భవానీనగర్‌లోని ఏకదంతా యూత్** అసోసియేషన్ ఆధ్వర్యంలో రమేష్ యాదవ్ నిర్వహణలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించి గణనాథుని ఆశీస్సులు పొందారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి హాజరై భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు.ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బబ్లూ, భరత్ కుమార్తో పాటు ఏకదంతా యూత్ అసోసియేషన్ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వర్షం కురిసే.. రైతు మురిసే

ఎండుతున్న పంటలకు జీవం ఆనందంలో రైతన్నలు

**ధారూర్, సెప్టెంబర్ 19 ( ప్రజా జ్యోతి):**గత కొన్ని రోజులుగా మండిపోతున్న ఎండలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు వర్షం కురవడంతో ఊపిరి పీల్చుకున్నారు. శనివారం ఉదయం నుంచి ఆకాశం మేఘావృతమై ఉండగా, మధ్యాహ్నం తర్వాత పలు ప్రాంతాల్లో వాన పడింది. మండలం పరిధిలోని నాగసమందర్, అల్లాపూర్, ధారూర్, రుద్రారం, మున్నూరు సోమారం, గడ్డమీద గంగారం వివిధ గ్రామాలలో వర్షం కురిసింది. దీంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. వర్షం కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈ వాన కొంత ఊరటనిచ్చింది. ప్రస్తుతం కురిసిన వర్షం పంటలకు ఉపయోగకరంగా ఉందని రైతులు తెలిపారు. పత్తి, కంది, వరి పంటలు ఎండుతున్న పంటలకు జీవఆదారం కావడంతో ఆనందంతో రైతన్నలు మురిశారు.